News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :281 | ఖమ్మం | శనివారం నవంబర్ 22, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## సంప్రదాయ ఉత్సవాలతో జాతీయ ఐకమత్యం

- యువత మన వారసత్వ కళాసంపద గురించి తెలుసుకోవాలి
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పిలుపు
- బొల్లారంలో భారతీయ కళామహోత్సవం ప్రారంభం

కళలు, సంప్రదాయ మహోత్సవాలతో జాతీయ ఐకమత్యం మరింత బలోపేతమవుతుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని, వీటి కారణంగా దేశ వారసత్వంపై ప్రజలకు అవగాహన పెరుగుతోందన్నారు. సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో 'పశ్చిమ్ కి పరంపర' పేరుతో ఏర్పాటు చేసిన భారతీయ కళామహోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'పశ్చిమ్ కి పరంపర కళామహోత్సవం రెండో వార్షిక కార్యక్రమం. పశ్చిమ భారతదేశం హస్తకళలు, జానపద సంప్రదాయాలు,

వివరాలు 2లో..





## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలు
# రిజర్వేషన్ గందరగోళం

సి కె న్యూస్ హైదరాబాద్: తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఈసారి అనేక చట్టపరమైన, రాజకీయపరమైన సంక్లిష్టతలతో సాగుతోంది. బీసీ రిజర్వేషన్ శాతం పెంపు, హైకోర్టు తాత్కాలిక ఆంక్షలు, గవర్నర్ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న ఆర్డినెన్స్, పాత, కొత్త రిజర్వేషన్ రొటేషన్ వ్యవస్థలపై గందరగోళం అవుతున్నాయి.

- నోటిఫికేషన్, రాజకీయ అనిశ్చితి
- ఈ నెలలోనే నోటిఫికేషన్, డిసెంబర్ లో ఎన్నికలు
- పాత రొటేషన్ పద్ధతిలోనే స్థానిక ఎన్నికలు
- డెడికేటెడ్ కమిటీ నివేదిక తూ... తూ... మంత్రమే...
- కోర్టు తీర్పులు పాటించాల్సిందే - గవర్నర్ ఆర్డినెన్స్ ఆమోదం గగనమే
- అనధికారంగా అన్ని పార్టీలు 42 శాతం రిజర్వేషన్ పాటిస్తాయి
- చట్టం రానిది బీసీ రిజర్వేషన్ అడుక్కోవడమే హక్కు

వివరాలు 2లో..

### ప్రస్తుతం ఏ రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు?

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను ప్రకటించినా, హైకోర్టు ప్రస్తుత ఎన్నికలు పాత రిజర్వేషన్ మ్యాట్రిక్స్ ప్రకారం నిర్వహించాలి అని స్పష్టం చేసింది. అంటే పూర్వంలో అమల్లో ఉన్న ఎస్సి, ఎస్టీ,బీసీ రిజర్వేషన్ శాతం గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో పాత రొటేషన్ వ్యవస్థ ప్రకారం 33 శాతం మహిళా రిజర్వేషన్ (ఎస్సి, ఎస్టీ,బీసీ వర్గాలలోనే) ఇవి యథాతథంగా అమలవుతాయి. బీసీ - 42% రిజర్వేషన్ ఈ ఎన్నికల్లో అమలు కావడం కలగానే మిగిలిపో నుంది..








## పోలీసుల అదుపులో మోస్ట్ వాంటెడ్ ఉప్పల సతీష్..



మోస్ట్ వాంటెడ్ ఉప్పల సతీష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత నెల నుంచి పరారీలో ఉన్న సతీష్ ను ముంబైలో అరెస్ట్ చేశారు పోలీసులు. రూ.23 కోట్ల మోసం కేసులో సతీష్ ప్రధాన నిందితుడు, ఈ కేసులో అతను కేంద్ర మాజీ మంత్రి కుమారుడు కూడా అయిన సీనియర్ డాక్టర్‌తో సహా అనేక మంది పెట్టుబడిదారులను మోసం చేశాడు. ఎంతో చాకచక్యంగా అక్టోబర్ లో సతీష్ ను పట్టుకున్నారు టాస్క్ ఫోర్స్ పోలీసులు. అయితే రెండు కోట్లు తీసుకుని టాస్క్ ఫోర్స్ ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ సతీష్‌ను తప్పించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ను సస్పెండ్ చేశారు అధికారులు.

వివరాలు 2లో..

## హీరా గ్రూప్ ఎండీకి షాక్..
## రూ.19 కోట్ల విలువైన స్థిరాస్తి వేలం



- అధిక వడ్డీ ఆశజూపి రూ.5,900 కోట్లు వసూలు చేసిన హీరా గ్రూప్
- దేశవ్యాప్తంగా 52కు పైగా కేసులు నమోదు
- ఆస్తులు వేలం వేసి బాధితులకు అందజేయనున్న ఈడీ

వివరాలు 2లో..

## సంస్కృతం ఒక మృత భాష ఉదయనిధి స్టాలిన్

చెన్నై : సంస్కృతాన్ని మృత భాష గా తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ అభివర్ణించారు. ఆయన వ్యాఖ్యలను బిజెపి నాయకురాలు తమిళ సై తీవ్రంగా తప్పుపట్టారు. శుక్రవారం చెన్నైలో జరిగిన ఓ పుస్తకావిష్కరణ సభలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమిళ్ అభివృద్ధికి 150 కోట్లనే కేటాయించింది. అదే మృత భాష అయిన సంస్కృతానికి

వివరాలు 2లో..



## రాష్ట్రానికి పొంచి వున్న మరో తుఫాన్..

### భయాందోళనలో రైతులు

**వాతావరణం:** మొంథా తుపాను కల్లోలం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న ఏపీ రైతాంగానికి మరో తుఫాన్ ముప్పు పొంచివున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ నెల 22 న బంగాళాఖాతంలో ఏర్పడబోతున్న

వివరాలు 2లో..




## పారిశ్రామిక యాజమాన్య హక్కుల జీవోలిచ్చింది భారత రాష్ట్ర సమితి హయాంలోనే..

- యాజమాన్య హక్కులున్న వారికే భూ వినియోగ మార్పిడికి అవకాశమిచ్చాం
- 30-50 శాతం ఫీజు నిర్ణయిస్తే.. రూ.5 లక్షల కోట్ల కుంభకోణమెలా అవుతుంది?
- మంత్రి శ్రీధర్‌బాబు ధ్వజం



పారిశ్రామిక భూములపై కేటీఆర్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల వినియోగ మార్పిడి కోసం 30-50 శాతం ఇంపాక్ట్ ఫీజు వసూలు చేయాలని నిర్ణయిస్తే.. అది రూ.5 లక్షల కోట్ల కుంభకోణమెలా అవుతుందో కేటీఆర్‌కే తెలియాలని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం పరిశ్రమలకు లీజుకిచ్చిన భూములపై యాజమాన్య హక్కులు కల్పిస్తూ 'ఫ్రీహోల్డ్' రైట్స్ పేరిట 2023 ఆగస్టులో మూడు జీవోలు ఇచ్చింది భారత రాష్ట్ర సమితి హయాంలో కాదా..? అని మంత్రి నిలదీశారు. యాజమాన్య హక్కులు ఉన్న వారికి మాత్రమే భూ వినియోగ మార్పిడి చేసుకునే అవకాశాన్ని తమ ప్రభుత్వం కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ పారిశ్రామికవాడల్లోని

వివరాలు 2లో..

## బెట్టింగ్ అని తెలియక ప్రమోట్ చేసినం

### నిధి అగర్వాల్, శ్రీముఖి, అమృత చౌదరి



- సిట్ ఎదుట నిధి అగర్వాల్, శ్రీముఖి, అమృత చౌదరి వెల్లడి
- బ్యాంకు అకౌంట్లను పరిశీలించిన అధికారులు
- ప్రమోట్ చేసిన యాప్స్‌తో చేసుకున్న అగ్రిమెంట్లపై ఆరా
- ఇప్పటికే విజయ్ దేవరకొండ, రానా, ప్రకాశ్‌రాజ్‌ను ప్రశ్నించిన సిట్?

వివరాలు 2లో..

ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా బెట్టింగ్ జరుగుతున్నదన్న విషయం తెలియకనే ప్రమోట్ చేసినట్లు సినీ నటి నిధి అగర్వాల్, యాంకర్ శ్రీముఖి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అమృతా చౌదరి వెల్లడించారు. స్కిల్డ్ బేస్డ్ గేమింగ్



## ప్రపంచ ఆర్థికాభివృద్ధికి చోదకశక్తిగా జేఎన్‌టీయూ

### వర్సిటీ వజ్రోత్సవాల్లో ఉపముఖ్యమంత్రి భట్టి ఆకాంక్ష

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయా(జేఎన్‌టీయూ)న్ని ప్రపంచ ఆర్థికాభివృద్ధికి చోదకశక్తిగా మార్చేందుకు అందరం కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూ వజ్రోత్సవాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. సిలికాన్ వ్యాలీలోని ప్రతిభావంతుల్లో ఐఐటీయన్లు, జేఎన్‌టీయూ విద్యార్థులదే అగ్రస్థానమని,

వివరాలు 2లో..

## తనిఖీలు ముమ్మరం చేయండి

### రవాణశాఖాధికారులకుమంత్రి పొన్నం ఆదేశాలు

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తీసుకొచ్చిన రవాణా శాఖ సంస్కరణలను మరింత కఠినంగా అమ లు చేయాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. రవాణా శాఖలో ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు కొనసాగించాలన్నారు. ఓవర్‌లోడ్ వాహనాలు రెండోసారి రూల్స్ ఉల్లంఘిస్తే వాహన పర్మిట్, డ్రైవర్ లైసెన్స్‌లను రద్దు చేయాలన్నారు. శుక్రవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత 10 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా

వివరాలు 2లో..



# తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలు-రిజర్వేషన్ గందరగోళం

**ఎన్నికల నోటిఫికేషన్ - తేదీలు ఇలా**

రాష్ట్ర ఎన్నికల సంఘం మరోసారి ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే పనిలో పడింది. డిసెంబర్ మొదటి వారంలో తెలంగాణ ప్రభుత్వం వారోత్సవాలు, ఇందిరమ్మ చీరల పంపిణి, కొన్ని అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రకటిత పథకాలు ప్రజలకు ఇచ్చి ఎన్నికల్లోకి పోవాలనే ఆలోచనతో ఉంది. ఎంపీటీసీ %-%జడ్పీటీసీ ఎన్నికలు గ్రామీణ స్థానిక సంస్థల మొదటి విడత, విడత, రెండవ విడతల ఎన్నికలు ముందు నిర్వహించలని అనుకున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్థానిక పంచాయతీ ఎన్నికలు పెట్టనిది నిధులు విడుదల చేయబోము అని హుంకరించదవడంతో ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలకే ముందుగా వెళ్లాలని అనుకుంటుంది. జిల్లాల వారిగా మూడు దశలో సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికలు, రెండు దశల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించెందుకు ప్రభుత్వం, ఎన్నికల సంఘం సిద్ధం అవుతుంది. కాగా ఈ నెల 24 న డెడికేటెడ్ కమిటీ నివేదిక హైకోర్టుకు సమర్పించిన తరువాత కోర్టు ఆదేశం ప్రకారం ఎలాంటి తాత్సరం లేకుండా నోటిఫికేషన్ ఇవ్వవాలని ప్రభుత్వం, ఎన్నికల సంఘం కోరుకుంటుంది. గ్రామ పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఒకేసారి నామినేషన్లు తీసుకొనే ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. నవంబర్ 24 లేదా 25 నాడు నోటిఫికేషన్ విడుదల, నవంబర్ 26 నుంచి నామినేషన్లు, డిసెంబర్ మొదటి వారంలో పంచాయతీ మొదటి విడత పోలింగ్, మూడు రోజుల వ్యవదిలో మరో రెండు విడతల పోలింగ్ ఉంటుంది. 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ అయిపోగానే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు మొతంగా రెండు ఎన్నికలు కలిపి 5 విడతల్లో డిసెంబర్ నెల లోపు ఎన్నికలు నిర్వహించడం కోసం ఎన్నికల సంఘం పెద్ద కసరత్తే చేస్తుంది.

**గవర్నర్ ఆర్డినెన్స్ ఏ స్థితిలో ఉంది?**

బీసీ 42 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లు అసెంబ్లీ ఆమోదించి, జీవో విడుదల చేసినప్పటికి, హైకోర్టు ఆయా ప్రక్రియ తాత్కాలికంగా హైకోర్టు నిలిపివేసింది. గవర్నర్ ఆమోదం కోసం పంపిన ఆర్డినెన్స్ తీర్మానం ఇంకా పరిశీలన దశలోనే ఉంది. అందువల్ల ఈ ఎన్నికల్లో ప్రస్తుతం ప్రభుత్వం ఆమోదించిన కొత్త రిజర్వేషన్ చట్టం అమలులోకి రాదు, భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం ఈ అవకాశం ఉంటుందని పలువురు వాదన. ఇతర రాష్ట్రాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఉన్నందున తెలంగాణలోనూ అమలు చేసే దిశగా ఒక రాజకీయ నినాదం ఇప్పటికే కేంద్ర స్థాయిలో కాంగ్రెస్ ఒక పాలసి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఈ నినాదం రాజకీయ దుమారం లేవకముందే బీజేపీ జాతీయ స్థాయిలో బీసీలకు స్థానిక రిజర్వేషన్ ఇచ్చి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లబ్దిపొందే పనిలో ఉన్నట్లు సమాచారం. దక్షిణాది రాష్ట్రాల్లో బీసీ వర్గీకరణ ఆధారంగా అధిక రిజర్వేషన్ ఇస్తూ ఆయా ప్రభుత్వాలు నడిపిస్తున్నాయని, వాటిని దెబ్బ కొట్టాలంటే జాతీయ స్థాయిలో బీసీ రిజర్వేషన్ సవరణ ఒక్కటే మార్గమని బీజేపీ బావిస్తుంది. ఇదే జరిగితే బీసీ ప్రాముఖ్యత జాతీయ స్థాయిలో నెరవేరి, చట్ట సభల్లో రిజర్వేషన్ కోసం మరో పోరాటానికి బీసీలకు మార్గం సుఘమనం అవుతుంది. రిజర్వేషన్ మొత్తం 50 శాతం దాటితే అది న్యాయపరంగా సవాలు అవుతుంది.

**రోటేషన్ పద్ధతి రిజర్వేషన్ అమలు**

కెసిఆర్ హయాంలో ఉన్న ఒకే రిజర్వేషన్ రెండుసార్లు అనే నియమం ఈసారి సైతం అమలులోకి వస్తుంది. పంచాయతీరాజ్ సవరణ చట్టంలో ఉన్న ఒకే రిజర్వేషన్ వరుసగా రెండుసార్లు రావచ్చనే క్లాజ్ ఇప్పటికీ చెల్లుబాటులో ఉంది. ఆ చట్టం రద్దు కాకుండ ప్రస్తుతం ఎన్నికల రిజర్వేషన్ చెల్లుబాటు కాదు. ఈ నేపథ్యంలోనే ఈ ఎన్నికల్లో పాత రొటేషన్ వర్తిస్తున్నందున, ఆయా గ్రామాల్లో అదే రిజర్వేషన్ వచ్చే వీలుంది. కొత్త రిజర్వేషన్ ఆర్డినేన్స్, జీవో అమలులో చట్టపరంగా లోపాలు ఉన్నందున పాత రొటేషన్ పద్ధతినే రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రయోగించాల్సిన పరిస్థితి వచ్చింది.

**పార్టీలు BC రిజర్వేషన్ అంశాన్ని ఉపయోగించుకొనే ఛాన్స్**

బీసీలకు మేము ప్రతిపాదించిన 42 శాతం రిజర్వేషన్ తమ నినాదం అంటూ కాంగ్రెస్ పార్టీ దీన్నే ఈ ఎన్నికల్లో పెద్ద రాజకీయ ఆయుధంగా చేసుకుంటుంది. అధికార పార్టీగా బీసీ ఓటు బ్యాంక్‌ను గట్టిగా తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేయడంలో ముందు వరసలో ఉంటుంది. బీజేపీ పార్టీ మాత్రం ఇది "కాంగ్రెస్ రాజకీయ స్టంటని, చట్టభద్ధంగా రిజర్వేషన్ అమలు చేసే దమ్ములేక కాంగ్రెస్ తప్పుడు పద్ధతుల్లో బీసీలను మోసం చేస్తుందనే ప్రచారం తీసుకున్ ప్రచారం చేస్తోంది. బీసీలకు మేమే నిజమైన రాజకీయ మిత్రులమని జాతీయ స్థాయిలో బీసీలకు రిజర్వేషన్ కల్పించే పనిలో మేము. ఉన్నామని బీజేపీ నమ్మించే ప్రయత్నం చేస్తుంది. టికెట్ పంపిణీలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చే ప్రాధాన్యతను ఎత్తి చూపే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్ తమ పాత బీసీ మద్దతును తిరిగి పొందేందుకు దూసుకెళ్తోంది. రిజర్వేషన్ కాదు, అసలు అభివృద్ధి కావాలనే ప్రచారం వైపు మొగ్గు చూపుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యం ఎత్తి చూపుతూ ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉంది.

**వాస్తవానికి లబ్ధి పొందే పార్టీ?**

గ్రామీణ తెలంగాణలో బీసీ ఓటు బ్యాంక్ అత్యధికంగా ఉన్నందున, అభ్యర్థి ఎంపికలో బీసీలకు అధిక ప్రాధాన్యం ఇస్తే కాంగ్రెస్‌కు ప్రత్యక్ష లాభం అవుతుంది. బీజేపీ, బీఆర్ఎస్ బీసీలను మిస్ అయితే నష్టం జరుగుతుందనేది ఇప్పటికే పసిగట్టి నష్ట నివారణ పనిలో ఉన్నట్లు కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఎక్కువ సంఖ్యలో బీసీ కొత్త ముఖాలను పరిచయం చేసే పనిలో టీపీసీసీ బిజీగా ఉంది.

ఈ ఎన్నికల్లో ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ఉత్సాహం ఉందా?

ప్రజల్లో గ్రామస్థాయిలో పంచాయతీ ఎన్నికలపై ఎప్పటికంటే ఎక్కువ చర్చ ఇప్పుడు జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ విషయం కారణంగా ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ఆసక్తి ఇంకా పెరిగింది. పోటీ అభ్యర్థుల్లో

ముందులా "గెలుపు ఖాయం" అన్న ఊపు తక్కువే అయినప్పటికీ బీసీ ప్రాధాన్యతపై కొత్త నాయకత్వానికి ఆశలు ఉన్నాయి. రిజర్వేషన్ మార్పు, కోర్టు కేసులు, తేదీల గందరగోళం వల్ల అభ్యర్థుల ప్రణాళికల్లో నిర్లిప్తత లోపల ఉన్న పార్టీ మద్దత్తుపై, ఎమ్మెల్యేల, ఎంపీల, నాయకుల అన్ని రకాల మద్దతుపై అభ్యర్థులకు ఉన్నాయి. ఆయా పార్టీల స్థానిక కేడర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం కొంత ఆత్మవిశ్వాసం కలిగి అభ్యర్థులు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. బీజేపీలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో శక్తి పెరిగినప్పటికీ, గ్రామ స్థాయిలో అభ్యర్థులు, పార్టీ అంత శక్తివంతంగా లేదు. బీఆర్ఎస్ తిరిగి బలపడి నిలబడేందుకు ఇంకా కష్టపడుతోంది. అనేక ప్రభుత్వ మార్గలు, కాంగ్రెస్ వర్గ బేధాలు, ఎమ్మెల్యేల పనితీరును ప్రజల్లో పలుచన చేసి లబ్ధి పొందే మార్గలు వెతుకోచ్చు. కాగా తెలంగాణ గ్రామ పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఎన్నికలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల భవిష్యత్తును నిర్ధారించే ఎన్నికలుగా, ప్రత్యేకంగా బీసీ రిజర్వేషన్ అంశం ఒక జాతీయ రాజకీయ ప్రయోగం కానుంది.

**డెడికేటెడ్ కమిటీ నివేదిక ఎం సూచనలు చేస్తుంది...**

తెలంగాణలో స్థానిక సంస్థల పంచాయతీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మునిసిపల్ ఎన్నికల కోసం ముందు ఒక ముందు చూపుగా హైకోర్టు సూచించిన కమిటీ. ఇది స్థానిక బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోటాను వెరిఫికేషన్ చేస్తూ నివేదికను కోర్టుకి ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిటీ (బీసీ పర్యవేక్షణ కమిటీ) వివిధ సామాజిక-ఆర్థిక డేటా విశ్లేషణ అనంతరం ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం స్థానిక సంస్థలలో బీసీల కోసం కనీసం 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సిఫార్సు చేయనుంది. కమిటీ నివేదికపై ఆధారంగా ప్రభుత్వం పలు కీలక జీవోలు, బిల్లు మార్పులు తీసుకు వచ్చి రిజర్వేషన్ పెంపుని అమలు చేయాలని కోరుతుంది. అయితే ఆ నివేదిక అమలు మాత్రం పంచాయతీ రాజ్ చట్టం నిబంధనలు, సవరణలు అనుసరించే హైకోర్టు తుది ఆదేశాలు ఉంటాయి. బీసీ రిజర్వేషన్ పెంపు కల్పించే హైకోర్టు స్టే తీర్పులో ట్రిపుల్-టెస్ట్ సుప్రీమ్ కోర్ట్ నిర్దేశిత ప్రమాణాలు అనుగుణమవ్వాలి అనె విషయం పేర్కొన్నది. దీంతో ప్రభుత్వం జారీ చేసిన కొన్ని జీవోలపై ఇప్పటికే న్యాయపరిశీలన కొనసాగుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించడంలో హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ స్థానిక ఎన్నికలను పాత రిజర్వేషన్ పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లే అవకాశం ఎక్కువ. డెడికేటెడ్ కమిటీ నివేదికను సామాజిక న్యాయానికి కీలకమైన దశగా ప్రభుత్వం పేర్కొన్నప్పటికి అది న్యాయ సూత్రాలను ప్రస్తుతం ప్రభావితం చేయదు. కొంత మందికి ఇది కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనం కోసం చేస్తుందని విమర్శలు చేస్తున్నారు.

డెడికేటెడ్ కమిటీ నివేదిక తుది రూపంలో పొందితే స్థానిక సంస్థల సీట్లు, రిజర్వేషన్ రోస్టర్ పూర్తిగా పరిష్కరించే అవకాశం ఇప్పట్లో లేదు. ఈ నివేదిక భవిష్యత్తు ఎన్నికల్లో మాత్రం ఉపయోగపడే అవకాశం ఉంది. హైకోర్టు స్టే వలన ప్రస్తుతం ఎన్నికలు పాత రెగ్యులర్ రిజర్వేషన్ ఆధారంగా జరగాల్సి వస్తుంది. హైకోర్టు ఈ కేసును త్వరగా పరిష్కారమవడం ద్వారా కమిటీ నివేదికపై తుది న్యాయ పరిశీలనకు వీలవుతుంది. తీర్పు వచ్చిన తరువాతే ప్రభుత్వం గవర్నర్ ఆమోదం/జీవో మార్పులతో కట్టుబడి రిజర్వేషన్‌ను ఖరారు చేయాల్సి ఉంటుంది. స్థానిక ఎన్నికలకు సంబంధించిన తుది షెడ్యూల్-నోటిఫికేషన్ ఇలాగే న్యాయ పరిణామాలపై ఆధారపడి మార్చవచ్చు. ఏది ఏమైనా డెడికేటెడ్ కమిటీ నివేదిక సూచనలు స్థానిక రాజకీయాల్లో గందరగోళం సృష్టిస్తున్నాయి. అయితే న్యాయ పరంగా మార్గదర్శకత విడుదలలపై స్టే, హైకోర్టు పర్యవేక్షణ కారణంగా తక్షణ ప్రయోజనాలు కమిటీ నివేదికతో జరిగేదేమి లేదు.

డి. వై. గిరి
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
రాజకీయ విశ్లేషకులు
హైదరాబాద్

# హీరా గ్రూప్ ఎండీకీ షాక్.. రూ.19 కోట్ల విలువైన స్థిరాస్తి వేలం

హీరా గ్రూప్ ఎండీ నౌహీరా షేక్?కు సంబంధించిన రూ.19.64 కోట్ల విలువైన స్థిరాస్తిని ఈడీ వేలం వేసింది. హీరా గోల్డ్ ఆస్తుల వేలం ప్రక్రియను కూడా ప్రారంభించినట్లు ఈడీ ప్రకటించింది. అటాచ్ చేసిన ఆస్తులను విక్రయానికి పెడుతున్నట్లు తెలిపింది. అధిక వడ్డీ ఆశ చూపి దేశవ్యాప్తంగా రూ. 5,900 కోట్లతో హీరా గ్రూప్ బోర్డు తిప్పేసింది. దేశవ్యాప్తంగా 52కు పైగా కేసులు నమోదయ్యాయి. 36 శాతం వడ్డీ ఆశ జూపి హీరా గ్రూప్ గతంలో పెట్టుబడిదారుల నుంచి వేల కోట్ల రూపాయలను సమీకరించింది. కానీ అసలు, వడ్డీ ఇవ్వకుండా బాధితులను మోసం చేసింది. ఈ క్రమంలో హీరా గ్రూప్‌నకు చెందిన రూ.428 కోట్ల విలువ చేసే ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఇప్పటి వరకు రూ. 93.63 కోట్ల విలువైన ఆస్తులను వేలం వేసింది. ఈ వేలం ద్వారా సమీకరించిన మొత్తాన్ని బాధితులకు అందజేయనుంది.

# సంస్కృతం ఒక మృత భాష ఉదయనిధి స్టాలిన్

- మొదటి పేజి తరువాయి

అయితే రూ. 2,400 కోట్లను ఇస్తున్నట్లు ఆయన తీవ్రంగా కేంద్ర ప్రభుత్వం పై విమర్శించారు. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను బిజెపి నాయకురాలు తమిళి సై సౌందర్య రాజన్ వ్యతిరేకించారు. ఈ విషయం పై ఆమె మీడియాతో మాట్లాడుతూ ఏ భాషను కూడా చనిపోయినట్లు పిలిచే హక్కు ఎవరికీ లేదు. ముఖ్యంగా దేశ వ్యాప్తంగా ప్రార్థనలు, ఆచారాల్లో నేటికి ఉపయోగిస్తున్న భాష చచ్చిపోయిందని పిలిచే హక్కు ఎవరికి లేదు. ఒక భాషను తగ్గించి, మరొక భాషను అభినందించే మనస్తత్వం తప్పు. భాష, సంస్కృతి గురించి మాట్లాడేటప్పుడు నాయకులు మరింత బాధ్యతాయుతంగా ఉండాలి అని ఆమె సలహానిచ్చారు. తమిళ్‌లో కూడా సంస్కృత పదాలు ఉంటాయి. తమిళం అనేది విశాల హృదయం కలిగిన భాష. ఇది సంస్కృతంతో సహా అనేక భాషల నుండి పదాలను, ఆలోచనలను గ్రహించింది. అంటే ఇది తమిళ్ బలమే కానీ బలహీనత కాదు అని తమిళ్ సై అన్నారు.

# తనిఖీలు ముమ్మరం చేయండి

- మొదటి పేజి తరువాయి

నిర్వహిస్తున్న తనిఖీలతో 4,748 కేసులు నమోదు చేశా మని, 3,420 వాహనాలను సీజ్ చేశామని మంత్రికి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.."తనిఖీలు మరింత ముమ్మరం చేయాలి. ఓవర్‌లోడ్ వల్లే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుని, లోడింగ్ పాయింట్ల వద్దే నివారణ చర్యలు తీసుకోవాలి. ఓవర్‌లోడ్ వాహనాలు సీజ్ చేయడంతో పాటు, పదేపదే ఉల్లంఘనలకు వాహన పర్మిట్, డ్రైవర్ లైసెన్స్‌ల రద్దు చేయాలి" అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

# ప్రపంచ ఆర్థికాభివృద్ధికి చోదకశక్తిగా జేఎన్‌టీయూ

- మొదటి పేజి తరువాయి

ఇస్రో నుంచి గూగుల్ వరకు, డీప్‌టెక్ నుంచి టెస్లా వరకు ప్రముఖ సంస్థల్లోనూ ఇక్కడ చదువుకున్న వారు పని చేస్తున్నారని పేర్కొన్నారు. '60 ఏళ్ల క్రితం నాగార్జునసాగర్ ఇంజినీరింగ్ కళాశాలగా ప్రారంభమైన జేఎన్‌టీయూ.. ఇప్పుడు దేశంలోనే తొలి సాంకేతిక విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందింది. విద్యార్థులు సెల్‌ఫోన్లను అదేపనిగా చూడకుండా.. పుస్తకాలు, ప్రయోగశాలలు, మెంటార్లతో ఎక్కువ సమయం గడపాలి. విద్య, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాల వంటి బలమైన పునాదుల ద్వారా తెలంగాణ 2047 వరకు గొప్ప ఆర్థిక వ్యవస్థగా మారనుంది. వచ్చే రెండేళ్లలో ప్రముఖ అంకుర సంస్థల హబ్‌గా మారనుంది. ఇందుకు జేఎన్‌టీయూ క్యాంపస్, అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు సిద్ధంగా ఉండాలి. దేశవిదేశాల్లో ఉంటున్న పూర్వవిద్యార్థులు జేఎన్‌టీయూ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి. వర్సిటీ లీజు, ఆస్తిపన్ను, రూ.800 కోట్ల అభివృద్ధి పనుల సమస్యలను పరిష్కరిస్తాం' అని భట్టి పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ అంటే కేవలం ఉద్యోగం కోసమే కాకుండా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధనలకు, ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరించేలా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పలువురు జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ జీవీ నరసింహారెడ్డి, పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఐఏఎస్‌లు ఎం.గోపాల్‌రెడ్డి, ఎస్.విజయ్‌మోహన్, డాక్టర్ ఫణిరాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# పారిశ్రామిక యాజమాన్య హక్కుల జీవోలిచ్చింది భారత రాష్ట్ర సమితి హయాంలోనే..

- మొదటి పేజి తరువాయి

భూములను ప్రైవేటుకు కట్టబెడుతున్నారంటూ కేటీఆర్ చేసిన ఆరోపణలపై సచివాలయంలో విలేకరులతో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. "కేటీఆర్ చెబుతున్న 9,292 ఎకరాల భూముల్లో.. చదును చేసి పరిశ్రమలకు కేటాయించినది 4,740 ఎకరాలే. మిగిలిన భూమి మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించారు. పరిశ్రమల అభివృద్ధి కోసం దశాబ్దాల కాలంగా ఈ కేటాయింపులు చేశారు. అజామాబాద్, కూకట్‌పల్లి, హాఫీజ్‌పేటల్లోని పరిశ్రమల భూములకు 'ఫ్రీ హోల్డ్' పేరిట యాజమాన్య హక్కులు కల్పించింది భారత రాష్ట్ర సమితి ప్రభుత్వమే. దీనికి సంబంధించి పరిశ్రమల శాఖ నుంచి జీవో ఎంఎస్.నం. 19, 20, 21లను 2023 ఆగస్టు 29న జారీ చేశారు. 2023లో శాసనసభ ఎన్నికలకు 4 నెలల ముందు ఈ 'ఫ్రీహోల్డ్' హక్కులు కల్పించారు. అసలు కుంభకోణం జరిగి ఉంటే.. వారి హయాంలోనే జరిగి ఉండాలి. పరిశ్రమల యజమానులు హక్కులు పొందాలంటే.. రిజిస్ట్రేషన్ విలువపై 100% చెల్లించాలని.. అవి చేతులు మారితే 200% కట్టాలని వారి హయాంలో జీవోలిచ్చారు. ఆ భూములు మరొకరి పరమైతే హక్కులు ఎలా కల్పిస్తారో వారికే తెలియాలి? అప్పుడు ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసుకున్నారో కేటీఆర్ చెప్పాలి? వారిచ్చిన యాజమాన్య హక్కులు ఉన్నవారికి భూ వినియోగ మార్పిడి చేసుకునే అవకాశం మాత్రమే మేం కల్పించాం. పరిశ్రమల సంఘాలతో స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఆ శాఖ కమిషనర్ పలు దఫాలుగా చర్చలు జరిపిన తర్వాతే.. 30 శాతం, 50 శాతం స్లాబులను ప్రతిపాదించారు. వినియోగ మార్పిడి(కన్వర్షన్) ఇంపాక్ట్ ఛార్జీల వల్ల రూ.4 వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల ఆదాయం వస్తుందని భావిస్తున్నాం. అది కూడా అందరూ దరఖాస్తు చేసుకుంటేనే. యాజమాన్య హక్కులు లేనివారు కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకోలేరు. పరిశ్రమలను ఆకర్షించడానికి కొన్ని రాష్ట్రాలు ఎకరం భూమిని 99పైసలకే కేటాయించడం చూస్తున్నాం. విద్యుత్తు, పన్ను రాయితీలను 20 ఏళ్ల పాటు ఇస్తున్నారు. మన దగ్గర భూముల విలువ ఎక్కువ, లభ్యత తక్కువ. అయినా పరిశ్రమలకు అనుకూలమైన ఎకోసిస్టం ఉండాలని అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నాం. కాలుష్య నివారణ కోసం ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలను వెలుపలకు తరలిస్తామని మొదటి నుంచీ చెబుతున్నాం" అని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# సంప్రదాయ ఉత్సవాలతో జాతీయ ఐకమత్యం

- మొదటి పేజి తరువాయి

సాంస్కృతిక విశిష్టతలు, చేనేత వస్త్రాలు, గిరిజన కళారూపాలు, ప్రాచీన వృత్తులు, వంటకాలను తెలంగాణ ప్రజలందరికీ పరిచయం చేసేందుకు ఇదో మంచి అవకాశం. గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల కళాకారులు తరతరాలుగా వారి కళావారసత్వాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేస్తున్నారు. భారతదేశంలో వారసత్వంగా వచ్చిన కళాసంపద, సంప్రదాయాలను యువతీయువకులు తప్పనిసరిగా తెలుసుకోవాలి. మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునేందుకు ఏటా లక్షల మంది విదేశీయులు వస్తున్నారు. ఎంతో ఆసక్తిగా సూక్ష్మ అంశాలను గ్రహిస్తున్నారు. కళామహోత్సవంలో ఈ సారి ప్రత్యేకంగా పశ్చిమ భారతదేశంలోని భాషలు, ఉపభాషలు, సాహిత్య సంప్రదాయాలకు సంబంధించిన విశేషాలు ఉన్నాయి' అని రాష్ట్రపతి వివరించారు.

**కళాకారుల గుండెచప్పుడుకు వేదిక: కిషన్‌రెడ్డి**

వారసత్వ సంప్రదాయాలు, కళలను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న కళాకారుల గుండెచప్పుడుకు పశ్చిమ్ కి పరంపర వేదికగా నిలుస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా హస్తకళల కళాకారులను ప్రోత్సహించేందుకు, కళారూపాలకు మరింత ప్రచారం కల్పించేందుకు కళామహోత్సవ్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

**నిఫ్ట్ విద్యార్థుల ఫ్యాషన్ షో...**

కళామహోత్సవ్‌లో హైదరాబాద్ నిఫ్ట్ విద్యార్థులు నిర్వహించిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. విద్యార్థులు రూపొందించిన దుస్తులను రాష్ట్రపతి పరిశీలించారు. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆమె సందర్శించారు. కళాకారులు, ప్రదర్శన బృందాల సభ్యులతో మాట్లాడారు. కళాబృందాల సభ్యులతో కొద్దిసేపు నృత్యం చేశారు. వేడుకల్లో తెలంగాణ, గోవా, రాజస్థాన్ గవర్నర్లు జిష్ణుదేవ్ వర్మ, పూసపాటి అశోక్ గజపతి రాజు, హరిభౌ కిషన్‌రావు బగాడే, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ శెఖావత్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, గుజరాత్ మంత్రులు నరేశ్‌భాయ్ పటేల్, మగన్‌భాయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జనవరిలో జరిగే మేడారం మహాజాతరకు రావాలంటూ రాష్ట్రపతి ముర్మును ఆహ్వానించారు. కళామహోత్సవం నవంబరు 22 నుంచి 30 వరకు కొనసాగుతుందని, ప్రవేశం ఉచితమని నిర్వాహకులు తెలిపారు.

# రాష్ట్రానికి పొంచి వున్న మరో తుఫాన్..

- మొదటి పేజి తరువాయి

అల్పపీడనం క్రమంగా బలపడి వాయుగుండంగా, ఆ తర్వాత తుఫాన్ గా మారే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు ప్రారంభమైన దశలో తుఫాన్ హెచ్చరికలు రావడంతో రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి వచ్చిన సమయంలో వాతావరణం భయపెడుతోందని టెన్షన్ పడుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడబోతోన్న తుఫాన్ వల్ల ఈ నెల 26 నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. బంగాళాఖాతంలో మలక్కా జలసంధి దాని పరిసరాల్లో ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం అవరించిందని వాతావరణ నిపుణులు గుర్తించారు. దీని ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం నాటికి అల్పపీడనం ఏర్పడనుందని అంటున్నారు. ఆ తర్వాత ఇది పశ్చిమ వాయువ్యంగా పయనించి ఈ నెల 24 వ తేదీ కల్లా వాయుగుండంగా మారి దక్షిణ బంగాళాఖాతంలో ప్రవేశించి ఏపీ తీరంవైపు రానుందని భారత వాతావరణ శాఖ తన అప్డేట్ లో తెలిపింది. కాగా ఈ నెల 26 న ఏర్పాటు కానున్న తుఫాన్ కు సెనయార్ అనే పేరు పెట్టారు. దీన్ని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సూచించింది. అయితే ఐఎండీ ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. గురువారం నాటి పరిస్థితుల మేరకు ఈ నెల 24న తొలుత తమిళనాడులో వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ నెల 26 నుంచి 29 వరకు తొలుత రాయలసీమ, ఆ తర్వాత దక్షిణ కోస్తా, ఉత్తరకోస్తాల్లో వర్షాలు కురుస్తాయి.

ఈ మూడు రోజులు భారీ, అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ తుఫాన్ కూడా మొంథా తుఫాన్ మాదిరిగా కాకినాడ-మచిలీమట్నం మధ్యే తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, ఉత్తరాది నుంచి వీస్తున్న చలిగాలుల ప్రభావంతో తుఫాన్ తీరం దాటే ప్రాంతంలో మార్పు ఉండే అవకాశాలు ఉన్నాయని కూడా చెబుతున్నారు. ఏదైనా సరే కోస్తా, రాయలసీమల్లో అనేక ప్రాంతాల పై ప్రభావం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఈ తుఫాన్ హెచ్చరికలతో రాష్ట్రంలో వరి, పత్రి రైతులు అప్రమత్తం కావాలని ప్రభుత్వం సూచిస్తోంది.

# బెట్టింగ్ అని తెలియక ప్రమోట్ చేసినం

- మొదటి పేజి తరువాయి

యాప్స్ అనే భావనతోనే ప్రచారానికి ఒప్పుకున్నామని తెలిపారు. ఈ మేరకు సీఐడీ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ అధికారులకు వారు స్టేట్‌మెంట్లు ఇచ్చారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు దర్యాప్తులో భాగంగా నిధి అగర్వాల్, శ్రీముఖి, అమృత చౌదరి శుక్రవారం సీఐడీ సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం 2 గంటలకు లక్డీకపూల్‌లోని సీఐడీ ఆఫీసుకు వచ్చిన వీరిని.. సిట్ టీమ్‌లోని ఇంటెలిజెన్స్ ఎస్పీ సింధుశర్మ, సీఐడీ ఎస్పీ వెంకటలక్ష్మితో కూడిన అధికారుల బృందం ప్రశ్నించింది. శ్రీముఖిని సుమారు గంటన్నర పాటు ప్రశ్నించగా.. నిధిఅగర్వాల్, అమృత చౌదరిని మూడు గంటల పాటు అధికారులు విచారించి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేశారు. అవసరమైతే మరోసారి విచారణకు అందుబాటులో ఉండాలని సూచించారు.

**బ్యాంకు అకౌంట్ల పరిశీలన**

సీఐడీ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు నిధి అగర్వాల్, శ్రీముఖి, అమృత చౌదరి సమాధానాలు చెప్పినట్లు తెలిసింది. జీత్ విన్ అనే బెట్టింగ్ సైట్?ను నిధి అగర్వాల్ ప్రమోట్ చేయగా.. ఎమ్88 అనే యాప్‌ను శ్రీముఖి.. యోలో 247, ఫెయిర్‌ప్లే యాప్‌లను అమృత చౌదరి ప్రమోట్ చేసినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. ఈ ముగ్గురూ ప్రమోట్ చేసిన యాప్స్‌తో చేసుకున్న అగ్రిమెంట్లు సహా ఆయా సంస్థలతో ఆర్థిక లావాదేవీలు జరిగిన బ్యాంక్ అకౌంట్లను పరిశీలించారు. అగ్రిమెంట్లు చేసుకున్న తర్వాత వీరు తీసుకున్న రెమ్యూనరేషన్ సహా యాప్స్ అకౌంట్ల నుంచి వీరి అకౌంట్లలో డిపాజిట్ అయిన లావాదేవీల వివరాలు సేకరించారు.

యువత ఆత్మహత్యలకు దారితీసిన బెట్టింగ్, గేమింగ్ యాప్స్? కేసుల దర్యాప్తు కోసం ప్రభుత్వం మార్చి 10న ఐదుగురు సభ్యులతో కూడిన సీఐడీ సిట్ వేసింది. పంజాగుట్ట, మియాపూర్ పోలీస్ స్టేషన్లు, సూర్యాపేట జిల్లాలో నమోదైన కేసుల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన టాలీవుడ్ నటులు, యాంకర్లు, యూట్యూబర్లు సహా 29 మందిని విచారిస్తున్నారు. ఇప్పటికే వి

## సీఎం పర్యటనకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 21, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని శుక్రవారం పరిశీలించి, వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ ప్రాంగణం మొత్తం ముఖ్యమంత్రి పర్యటనకు అనుగుణంగా తీర్చిదిద్దే పనుల్ని కలెక్టర్ విభాగాల వారీగా పరిశీలిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆడిటోరియం, హాస్టల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లు, అంతర్గత రహదారుల మరమ్మత్తు, వంటి కీలక ప్రదేశాలను సందర్శించి, పనుల పురోగతిపై ఇంజనీరింగ్ మరియు యూనివర్సిటీ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతీ పని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఏవైనా ఉంటే వెంటనే నివేదించాలని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. యూనివర్సిటీ మొత్తం పరిశుభ్రత మరియు పచ్చదన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ,ప్రతి విభాగాన్ని అందంగా మార్చేందుకు ఎంపీడీవోలను ప్రత్యేక విభాగాలకు కలెక్టర్ నియమించారు. గ్రౌండ్ లెవెలింగ్, మొక్కలు నాటడం, రోడ్ల పక్కన హార్టికల్చర్ పనులు, చెత్త తొలగింపు వంటి సుందరీకరణ కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున యూనివర్సిటీ ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా కనిపించాలనే లక్ష్యంతో పనుల్ని అమలు చేయాలని ఆయన సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనలో ఏలాంటి లోపాలు లేకుండా, ప్రణాళిక బద్ధంగా పని చేయాలన్న దిశగా విద్యుత్, నీటి వసతులు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మీడియా ఏర్పాట్లు, వసతి సదుపాయాలు వంటి అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యటన విజయవంతం కావాలంటే ప్రతి శాఖ సమిష్టిగా పనిచేయాలని, అన్ని ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠకు తగ్గట్టుగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా పరిపాలన పూర్తిస్థాయి సమన్వయంతో పని చేసి, సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పరిశీలన లో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిపిఓ అనూష, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎంపీడీవోలు కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21, పాల్వంచ మండలం, కేశవాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతముల తో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయం లోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమముల లో పాలక మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.
పై కార్యక్రమములు దేవస్థానంలో నిర్వహించ బడినవని దేవస్థాన కార్య నిర్వహణాధికారి, పాలకమండలి వారు ఒక ప్రకటనలో తెలియచేశారు.ద

## సింగరేణి సేవా సమితి వృత్తి శిక్షణా తరగతులు...

● పరిశీలించిన డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 21, సింగరేణి సేవా సమితి ద్వారా సింగరేణి గృహిణులతో పాటు పరిసర ప్రాంత మహిళలకు వృత్తి శిక్షణ తరగతుల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశం తో 2025-26 ఆర్థిక సంవత్సరం లో నిర్వహిస్తున్న సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా బాబుక్యాంప్, ఎన్.కే.నగర్ ఏరియా సేవాసెంటర్ లో నిర్వహిస్తున్న ఉచిత మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణా తరగతులను డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ముఖ్యంగా ఈ యొక్క వృత్తి విద్యా కోర్సులకు క్రమం తప్పకుండా హాజరవుతూ శ్రద్దగా నేర్చుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం లో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావుతో పాటు కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రటరీ బి.మాధవీ స్వర్ణలత, శిక్షకులు స్వాతి, పద్మావతి మహిళలు పాల్గొన్నారు.

# శారీరక, భౌతిక ఎదుగుదలతోనే సరియైన మూర్తిమత్వం లభిస్తుంది.ఎన్ఐటి వరంగల్ ఆచార్యులు రవికుమార్ .





సి కె న్యూస్ నవంబర్ 21 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల స్థాయి చెకుముకి పిల్లల సైన్స్ సంబరాలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో టీచింగ్ లెర్నింగ్ సెంటర్ భవనంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ సైన్సు సంబరాలను ప్రారంభిస్తూ, మన భారతదేశంలో ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు అన్నిటికన్నా అగ్రగామిగా ఉండేందుకు సరిపడు మానవ, ప్రకృతి వనరులు ఉన్నాయి. కానీ అగ్రభాగ జనాభా మూఢనమ్మకాల బారిన పడి ఆశించినంత ప్రగతి సాధించలేకున్నాము. విద్యార్థులుగా మీరంతా పాఠశాల దశలోనే ప్రశ్నించే తత్వాన్ని ,శాస్త్ర దృక్పథాన్ని అలవర్చుకొని సైన్స్ పద్ధతిలో జీవించాలని అన్నారు. వైజ్ఞానిక సదస్సులో కీలక ఉపన్యాసం చేసిన ఎన్ఐటి వరంగల్ ఆచార్యులు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తల్లిదండ్రులు కేవలం విద్యాపరమైన ఎదుగుదల పైదే దృష్టి పెడుతున్నారు విద్యాపరంగా ఎదగాలంటే శారీరకంగా మానసికంగా ఎటువంటి సమస్యలు ఉండకూడదు అందుకు క్రీడలు వ్యాయామం దోహదం చేస్తుంది వీటికి ప్రాముఖ్యత ఇచ్చినప్పుడే మానవుడి సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది అన్నారు .ఈ సందర్భంగా నిర్వహించిన సైన్సు ప్రతిభాపాటవ పోటీలలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా పరిషత్ పాఠశాల దేవుడూరు ప్రథమ స్థానం జిల్లా పరిషత్ పాఠశాల తాటికాయల ద్వితీయ స్థానం ,రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రథమ స్థానం ,ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానం, శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ పాఠశాల ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు .ఈ కార్యక్రమాన్ని కవితా దేవి ,సురేష్ ,రామకృష్ణులు సమన్వయం చేయగా మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు, గైడ్ టీచర్లు హాజరయ్యారు .ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ రాజమ్మ సుధీర్ రెడ్డి రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్స్య విగ్రహానికి మోక్షం ఎన్నడు.

● జిల్లా కలెక్టర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చెప్పినా కదలని పరిస్థితి.
● డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్స్య విగ్రహాన్ని మరచిన నేతలు..
● కాంస్య విగ్రహానికి అధికారులు పార్టీ నేతలు కదలాలి..
● అల్లాడి పాల్ రాజ్ డిమాండ్...




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటులో జాప్యం జరుగుతుందని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తపరిచారు ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ భద్రాచలం నడిబొడ్డున ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రోజు రోజుకి క్షీణించి పోతుందని దానిని దృష్టిలో పెట్టుకొని గతంలో రాజకీయ నేతలు కాంస్య విగ్రహం తీసుకొచ్చారని దానికి జిల్లా కలెక్టర్ కూడా స్పందించి ఏర్పాటుకి సమ్మతం తెలిపారని బిపిఎల్ కాంట్రాక్టర్కు అప్పచెప్పారని ఆయన పేర్కొన్నారు అయినా ఇప్పటిదాకా తీసుకువచ్చిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతుందని అది సరైనది కాదని ఆయన ఆవేదన చెందారు దీనిపైన ఎక్స్ ఎమ్మెల్యే అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కలగజేసుకుని అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు భద్రాచలం పట్టణంలో ఎస్సీలకు ఏదైనా పని కావాలంటే దాని మీద శ్రద్ధ లేదని కానీ దళితుల ఓట్లు కావాలంటే ఎమ్మెల్యే ఎంపీలకు దళితులపై ప్రేమ చూపించి ఓట్లు వేయించు కుంటున్నారని అలాగే దళితులకి దేవుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడానికి ఎవరు సహకరించట్లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఎంపీ బలరాం నాయక్ అలాగే అధికారులు స్పందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పెట్టని పక్షంలో దశల వారి పోరాటం చేయడానికి సిద్ధపడతామని ఆయన తెలిపారు...

## భద్రాద్రి జిల్లాలో ఇండియా హౌస్ బృందం విస్తృత పర్యటన.....

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకంలో విపత్తు ప్రణాళిక హ్యాండ్‌బుక్ రూపకల్పన...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 21, జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్‌ను శాస్త్రీయ ఆధారాలతో, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించిన దిశలో, ఇండియా హౌస్ ప్రతినిధి బృందం శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన నిర్వహించింది. జాహ్నవి, సోనల్ ఘోడ్గే, మురళి (డిప్యూటీ కలెక్టర్) లతో కూడిన ఈ బృందం సహజ వనరులు, పర్యావరణ వ్యవస్థ, అడవి సంరక్షణ, పరిశ్రమల ప్రభావం, వాతావరణ మార్పుల నేపథ్యం వంటి అంశాలను పరిశీలిస్తూ పలు ప్రాంతాలలో ప్రత్యక్ష సమాచారం సేకరించింది.

పర్యటనలో భాగంగా ముందుగా సింగరేణి ఆధ్వర్యం లో నడుస్తున్న నర్సరీలను సందర్శించిన బృందం, గనుల తవ్వకాల వల్ల కోల్పోయిన అడవులను పునరుద్ధరించేందుకు చేపడుతున్న పునర్వనీకరణ చర్యలు, శాస్త్రీయ పద్ధతుల్లో పెంచుతున్న వివిధ జాతుల మొక్కలు, పునరావాసం చేసిన గనుల ప్రాంతాల్లో అమలు చేస్తున్న జీవవైవిధ్యం సంరక్షణ కార్యక్రమాలపై అధికారులు ఇచ్చిన వివరాలను సమగ్రంగా పరిశీలించింది. పర్యావరణ పరిరక్షణ చర్యలలో సింగరేణి సంస్థ చేపడుతున్న నాణ్యతా ప్రమాణాలను కూడా బృందం అధ్యయనం చేసింది.

తదుపరి కిన్నెరసాని అభయారణ్యం మరియు కిన్నెరసాని డ్యామ్‌ను సందర్శించిన బృందం, అభయారణ్యం లో అరుదైన వృక్షజాతులు, జంతువులు, అడవి సంరక్షణ పథకాలు, అడవుల నరికివేత వల్ల వాతావరణ మార్పులపై పడుతున్న ప్రభావం వంటి అంశాలను అటవీ అధికారులు వివరించారు. కిన్నెరసాని డ్యామ్ వద్ద నీటి నిల్వలు, వరద నియంత్రణ వ్యవస్థ, జలవనరుల నిర్వహణ విధానాలు మరియు డ్యామ్ భద్రతా ప్రమాణాలను బృందం సమీక్షించింది.

అటవీ శాఖ అధికారి కృష్ణగౌడ్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో అడవుల ప్రస్తుత స్థితి, అక్రమ వృక్ష నరికివేత నియంత్రణ చర్యలు, వాతావరణ మార్పులతో సంభవించే సహజ విపత్తుల ప్రభావం, వరదలు మరియు నేల ధూపాన్ని నిరోధించేందుకు చేపట్టాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.


మాదారం గ్రామంలోని నాయకపోడు మాస్క్ తయారీ కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా, మాస్క్ తయారీలో వినియోగించే చెక్క మూలాలు, వాటి వల్ల అడవులపై పడే ప్రభావం, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాల అమలు వంటి అంశాలను బృందం సమీక్షించింది. అనంతరం దమ్మపేటలోని ఆయిల్ పామ్ పరిశ్రమను సందర్శించి, ఉత్పత్తి విధానాలు, పరిశ్రమ వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ చర్యలపై అధికారులు అందించిన వివరాలను అధ్యయనం చేశారు.

రోజంతా సాగిన ఈ విస్తృత క్షేత్ర అధ్యయనంలో బృందం జిల్లాలోని సహజ వనరులు, అటవి వ్యవస్థ, పరిశ్రమల పర్యావరణ ప్రభావం, గ్రామీణ జీవన విధానాలు వంటి పలు కీలక రంగాలపై వివరాలను సేకరించింది. ఈ సమాచారం మొత్తం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకంలో రూపుదిద్దుకుంటున్న జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్ తయారీలో ప్రధాన ఆధారాలుగా ఉపయోగించబడనున్నాయని అధికారులు తెలిపారు.

ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అండర్ 18 వాలీబాల్ పోటీలు

● మెదక్ జిల్లా వాలీబాల్ అధ్యక్షులు పరంజ్యోతి ఆధ్వర్యంలో



నవంబర్ 21 (సీ కే న్యూస్) చేగుంట:మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి, ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 18 వాలీబాల్ ఎంపికలో 80 మంది బాలికలు 150 బాలురు వరకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వాలీబాల్ ప్రధాన కార్యదర్శి రవీందర్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, అల్లి నరేష్, జి సంజీవ్, మహి, మహేందర్, కరుణ, ఇర్ఫాన్ డాక్టర్ సుందర్ సింగ్, ప్రభాకర్, పాల్గొన్నారు.
ఎంపికైన క్రీడాకారులు ఈనెల 29 నుండి వచ్చేనెల రెండవ తారీకు వరకు, రాజన్న సిరిసిల్ల, రాజన్న స్టేడియం గ్రౌండ్లో నిర్వహించబడతాయని అయిత పరంజ్యోతి తెలిపారు..

## టీ-హబ్‌ను సందర్శించిన డీఎంహెచ్వో తుకారం రాథోడ్...





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన టీ%-%హబ్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుకారం రాథోడ్ వైద్య సిబ్బందికి సమయపాలనకు ప్రాముఖ్యత ఇవ్వాలని, రోగులకు రక్త పరీక్షల వివరాలు సమయానుసారంగా, పారదర్శకంగా అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా వైద్యశాల పరిసరాలను పరిశీలించి శుభ్రత, నిర్వహణ, సేవలపై తగిన సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి , డిపిఎంవో మోహన్ ఆర్ ఎం ఒ సీతారాం సూపర్డెంట్ రాధ క్రిష్ణ టీ హబ్ మేనేజర్ తేజావత్ రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు పాడుబడ్డ భవనం నేడు పెద్దాపరేషన్ చేసే పేదల ఆసుపత్రి.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్ల సేవలు అమోఘం...

## జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే , డి సి హెచ్ ఎస్ డా రవి బాబు ప్రత్యేక కృషి...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,**03 సంవత్సరాక క్రితం పాడుబడ్డ భవనం లాగా ఉన్న చర్ల ఆసుపత్రి నేడు అన్ని వసతులతో నీరుపేద వారికి సంజీవనిలా మారింది. జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సహకారం, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు ప్రత్యేక శ్రద్ధ, భద్రాచలం శాసన సభ్యులు డా తెల్లం వెంకటరావు సూచనలు వెరసి చర్ల ఆసుపత్రి పరిసర ప్రజలతో పాటు పక్కనున్న ఛతీస్ఘడ్ ప్రజల మన్ననలు సైతం పొందుతోంది.కేవలం ఒక సంవత్సర కాలంలో అంచలంచలుగా ఎదుగుతూ కేవలం ఎంబీబీఎస్,డెంటల్ డాక్టర్స్ తో నడిచిన ఆసుపత్రి నేడు నలుగురు స్పెషలిస్ట్ డాక్టర్స్ తో సేవలు అందిస్తోంది. మారుమూల ప్రాంత మైనా నేపథ్యం లో ప్రత్యేక శ్రద్ధ వహించినా జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ఆసుపత్రి కి కావాల్సిన స్పెషలిస్ట్ వైద్యులు, మౌలిక సదుపాయాలు, డయాలిసిస్ సేవలు, పోస్ట్ మార్టమ్ సేవలు, సానిటేషన్ సేవలు, ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు, జనరేటర్ ఏర్పాటు కి జిల్లా మంత్రులు,స్థానిక శాసనసభ్యుల సమన్వయం తో ఏర్పాటు చేశారు. ఈ సదుపాయాలతో స్థానికులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయి. నాడు డయాలిసిస్ కోసం, ప్రసూతి సేవలు,కుటుంబ నియంత్రణ సేవలు, పోస్ట్ మార్టెం సేవల కోసం భద్రాచలం వరకు అరవై కిలోమీటర్లు ప్రయాణించినా రోగులు నేడు స్థానికంగానే సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం పదహారు మంది డయాలిసిస్ రోగులు చికిత్స పొందుతున్నారు.నేడు ఒక రోజే 3 పెద్దపరేషన్ లు జరిగాయి అంటేనే ఆసుపత్రి పట్ల ప్రజల నమ్మకం తెలుస్తుంది. ప్రసూతి వైద్యురాలు శ్రావణి,పిల్లల వైద్యుడు రవి కుమార్, మత్తు డాక్టర్ శివ రామ కృష్ణ ప్రసాద్, డాక్టర్ రామ్ ప్రసాద్ సమన్వయంతో ఆపరేషన్ కాగా రోగులు ఆపరేషన్ అనంతరం క్షేమంగా ఉన్నారు. పిల్లల వైద్య నిపుణులు కూడా అందుబాటులో ఉండడం నిన్న రాత్రి వనవాసి హాస్టల్ విద్యార్థులకు తీవ్ర గొంతునొప్పి,జ్వరం తో వచ్చిన పిల్లలను రాత్రి పూట కూడా చికిత్స చేయడం తో ఆసుపత్రి సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 10 కోట్ల తో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పనులు ప్రారంభమైన నేపథ్యం లో త్వరలోనే నూతన భవనం తో మరింత సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది.

# భూ కబ్జా ఆరోపణలు అవాస్తవం - పై అధికారులు పరిశీలించి నిర్ధారణ చేయాలి.

- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రనర్సింహా యాదవ్.
- బొలుగుల భాగ్యపై ఎలాంటి దాడి చేయలేదు.
- సాక్షాలు ఉంటే నిరూపించమను దేనికైనా సిద్ధమే.
- వారి ఇష్టానుసారమే వారి పాసుబుక్కు నా దగ్గర పెద్దల సమక్షంలో పెట్టినారు.
- బుర్ర సుశీల భూమి ఖరీదుకు కొన్నాను సాక్షాదారాలు ఉన్నాయి.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు

గ్రామంలోని కొద్దిమంది ప్రోద్బలంతో బుర్ర సుశీల తనపై చేసిన భూ కబ్జా ఆరోపణలపై చర్చకు సిద్ధమా అని మండల పరిధిలోని ఆర్రూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నర్సింహా యాదవ్ డిమాండ్ చేశారు.శుక్రవారం అరూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన చిట్టెడి జనార్దన్ రెడ్డి,సిఎన్ రెడ్డి ప్రోద్బలంతో తనపై కొద్దిమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని,బుర్ర సుశీల కుమార్తెల వద్ద 2012 సంవత్సరంలో 6 లక్షల రూపాయలను వెచ్చించి 3 ఎకరాల 16 గుంటల భూమిని గ్రామ పెద్దల సమక్షంలో కొనుగోలు చేశానని, తెలిపారు బొలుగుల భాగ్య చేసిన ఆరోపణలపై భాగ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబ సమస్యల గొడవను పెద్దమనుషులకు వివరించి తన తండ్రి బొలుగుల నర్సింహా పేరుపై ఉన్న పాస్ పుస్తకాలను పెద్దమనుషుల ఉంచామని,తమ పంచాయతీ తీర్మానం తర్వాత పాస్ పుస్తకంతో పొతి చేసుకోవాలని నిర్ణయించామని,బుర్ర నర్సింహా యాదవ్ పైన బొలుగుల భాగ్య చేసిన ఆరోపణలు అవాస్తవమని బోలుగుల రాజు,జ్యోతి లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు బుర్ర శ్రీను,కొడితాల కర్ణాకర్,బండారు మహిపాల్ రెడ్డి,కొప్పుల బాలరాజు,బండారు చిన్న నరసింహారెడ్డి,వెలిమినేటి పెంటయ్య,మర్రి ముత్యాలు,పిట్టల సుధాకర్,పోలెపాక నర్సింహా,కసిరబోయిన నర్సింహా,బుర్ర శ్రీశైలం,కేదరి నరేష్,చిలకమర్రి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్టులో శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులకు మండలం మొదటి స్థానం....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలంలో ఈరోజు జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో చింతకాని మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో భాగంగా విద్యార్థుల్లో ప్రతిభా వికాసాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో నిర్వహించిన ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో గ్లోబల్ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు పగడాల కోటి నేహాల్, భీమ పంగి అభిషేక్, గార్లపాటి సుశాంత్ తమ ప్రతిభను ప్రదర్శించి మండలంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి చింతకాని మండల ఎంఈఓ రామారావు విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యాభివృద్ధికి ఇలాంటి పోటీ పరీక్షలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. అదేవిధంగా చింతకాని మండలంలో ఉన్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.అనంతరం మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్న విద్యార్థిని విద్యార్థులకు షీల్డ్ మరియు ప్రశంస పత్రాలు అందించడం. జరిగింది. చింతకాని మండలంలో నిర్వహించినటువంటి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో అత్యంత ప్రతిభను ఘనపరిచిన విద్యార్థులను శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచ యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

# దేశాన్ని దోచుకుంటున్న మోదీ, అమీషా..!





- మతోన్మాదుల ఆరాచాకాలపై పోరాడేది కమ్యూనిస్టులే..
- జూలూరుపాడుకు చేరుకున్న సిపిఐ బస్సు జాతా..
- ఘన స్వాగతం పలికిన మండల సిపిఐ నేతలు..
- సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు బాల నరసింహ..

**సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాథీరాం నాయక్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు మండలందేశంలో రానున్న రోజులలో మతోన్మాదుల మెదలు వంచేది కమ్యూనిస్టులేనని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బాల నరసింహ అన్నారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరగనున్న సీపీఐ శతవసంతాల ముగింపు బహిరంగ సభ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గద్వాల నుండి ప్రారంభమైన సీపీఐ బస్సు జాతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు చేరుకుంది. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్ అంబేద్కర్ కూడలి వరకు సీపీఐ జూలూరుపాడు మండల నాయకత్వం భారీ ఎత్తున జాతా బృందానికి స్వాగతం పలికారు, అనంతరం చౌరస్తా వద్ద ప్రసంగించారు.

జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బాల నర్సింహ లకు పార్టీ నాయకులు పూలమాలలు, ఎర్రని కండువాలు వేసి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇటీవల దేశంలో అనేక రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఓడించడంలో చతికిల పడిందని అన్నారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో కమ్యూనిస్టులు పురోగమిస్తున్నారని అన్నారు. భారత దేశంలో మావోయిస్టులు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం అన్న తమ పంథాను వీడి ప్రజాస్వామ్య ఉద్యమాలలో కమ్యూనిస్టులతో కలిసి రావాలని అన్నారు. దేశంలో చీలిపోయిన కమ్యూనిస్టులు సైతం ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగి పోతున్నాయని, రూపాయి పతనంతో మరింత ఆర్థిక మాంద్యం ఏర్పడిందని అన్నారు.ఈ క్రమంలో ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని, దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలిచారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ అనేక సంఘాలను నిర్మాణం చేసిందని, విద్యార్థి యువజన మహిళా కార్మిక కర్షక మేధావి వర్గాలతో వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ప్రజా సంఘాలకు దిశానిర్దేశం చేసిందన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తున్నది. బూటకపు ఎన్కౌంటర్ లు, బిజెపికి చేస్తున్న మానవ హననానికి వ్యతిరేకంగా ప్రజా స్వామిక వాదులు, రోడ్ల మీదికి రావాలని అన్నారు. అశేష త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ మరింత త్యాగాలకు సిద్ధపడుతూ భవిష్యత్తులో బిజెపి చేస్తున్న దుర్మార్గ రాజకీయాలను తిప్పి కొట్టడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. అదే విధంగా జాతాకు నాయకత్వం వహిస్తున్న బాల నర్సింహ. మాట్లాడుతూ 100 వసంతాల సీపీఐ అశేష త్యాగాలు చేసిందని, అధికార కాంక్ష ఉదేశ్యంతో కాకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాతో ప్రజల మన్ననలు పొందిన ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ అని అన్నారు. కానీ నేడు స్వార్థ ప్రయోజనాల కోసమే రాజాకీయాలు చేస్తున్నారని ప్రజలు గమనించాలని, అందుకే ప్రజల కోసం నిరంతరం ఉద్యమించే సీపీఐ ను ఆదరించాలని వారు అన్నారు. అదేవిధంగా విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల పాలకుల నిర్లక్ష్య పూరిత విధానాలు మారాలని చదువు పూర్తి చేసిన వెంటనే ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి తండ్రి సురేష్, సిపిఐ వైరా ఇంచార్జ్ ఎర్ర బాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు చంద్ర నరేందర్, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఎల్లంకి మధు, షేక్ నాగుల మీరా, పొన్నగంటి వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, కొండ వీరయ్య, గుడిమెట్ల సీతయ్య కంచర్ల రాఘవేంద్రరావు, గొల్ల మల్ల సామేలు, పసుపులేటి పవన్, నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# సాటి మనిషి పట్ల సఖ్యతతో జీవించడమే దేవుని యెడల నిజమైన భక్తి.

- షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామి హింద్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం/ చుంచుపల్లి జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,**ఆదర్శ సమాజం కోసం, శాంతియుత సత్ సమాజం కోసం మంచి పొరుగు వారిగా జీవించాలని ఇస్లాం బోధిస్తుంది అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.ఆదర్శ పొరుగు వారిగా, పొరుగు వారి హక్కులను నెరవేర్చడం కోసం జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ నెల నవంబర్ 21 వ తేదీ నుండి నవంబర్ 30 వరకు నిర్వహించబడుతున్న హం సాయోం కే హుఖుక్ పొరుగు వారి హక్కులుఅన్న ఉద్యమం లో. భాగంగా పెనగడప పంచాయతీ లోని మసీదు లో ఆయన మాట్లాడుతూ మనిషి సాటి మనిషి తో వ్యవహరించే తీరే నిజమైన ఆరాధన అని, పొరుగు వారు పస్తులు ఉండగా మీరు మాత్రం కడుపు నిండా తిని నిదుర పోతే మీరు విశ్వాసులే కాదు అంటే పొరుగు వారు బాధల్లో ఉండగా మీరు మాత్రం మీ భార్య పిల్లల తో హాయిగా తింటూ ఆనందాల్లో తెలిఆడితే మీరు దైవాన్ని విశ్వాసించే వారు కానేకాదు అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అలాగే మీ పనుల వల్ల మీ పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలిగిన మీరు విశ్వాసులు కాదు అని అన్నారని దైవాన్ని నమ్మేవారు పొరుగు వారికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూసుకోవాలి అని అన్నారు.

అలాగే బజార్ లో ముఖ్యంగా పార్కింగ్ విషాయాల్లో ఏదైనా శుభకార్యాలు జరుపుకునే సందర్భంగా లో కూడా పక్కవారికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి అని కోరారు.చిన్న చిన్న విషయాలకు పట్టింపులకు పోకుండా ఒకరినొకరు క్షమించే మనస్తత్వం కలిగి ఉన్నప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి అని అందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని దైవం చే ప్రమించబడాలి అని అంటే కులమతాలకు అతీతంగా అందరితో మంచితనం తో మసలుకోవాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మాజీద్ రబ్బానీ, మసీదు ఇమామ్ మౌలానా అంజద్, మసీదు అధ్యక్షుడు అబ్దుల్ రహీం, మైనారిటీ నాయకులు రహీం ఖురేషీ, ఐ ఎన్ టి యు సి నాయకులు రజాక్, షబ్బీర్, షమీం, జానీ బాయ్, టి ఆర్ యస్ నాయకులు హమీద్, రసూల్ తదితరులు పాల్పగొన్నారు. .

# చింతకాని మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు సంబంధించి...

హైకోర్టు సూచనలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ క్రింది విధంగా రిజర్వేషన్లు ఉండే అవకాశం ఉంది..




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఇటీవల ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ స్థానాలు యథా విధంగా ఉండే అవకాశం ఉంది. వీటిలో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చు.

నాగులవంచ, బస్వాపురం, రేపల్లెవాడ, గాంధీ నగర్, పందిళ్ళపల్లి, కొదుమూరు గ్రామపంచాయతీలు బీసీ రిజర్వ్ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి..

ఇటీవల ప్రకటించిన మిగిలిన బిసి రిజర్వేషన్ స్థానాలు.. జనరల్ అయ్యే అవకాశం ఉంది..

జనరల్, బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రేపు (మహిళ/ పురుష) తీసే లాటరీలో నిర్ధారణ అయ్యే అవకాశం ఉంది..

సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు అన్ని రేపు సాయంత్రం అధికారికంగా ... జిల్లా అధికారులు ప్రకటించనున్నారు...

# ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్నెస్పీ

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**రైల్వే జీఎంకు ఎంపీ చేసిన విజ్ఞప్తితో నిర్మించిన రైల్వే శాఖ

పంటచేలకు వెళ్లే దారి కష్టాన్ని తీర్చారంటూ.. పార్లమెంట్ సభ్యులు రామసహాయంకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక రైతులు

ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలోనీ పాతర్లపాడు రైల్వే గేట్ ( ఎల్ సీ నంబర్ 112) నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు.. 900 మీటర్ల మేరకు సీసీ రోడ్డును రైల్వే శాఖ పూర్తి చేసింది. లినాగులవంచ, పాతర్లపాడు గ్రామాల రైతులు కాజీపేట- విజయవాడ మూడో రైల్వే లైన్ కోసం తమ వ్యవసాయ భూములు ఇచ్చారని, ఈ లైన్ తర్వాత వారి పంట పొలాలకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నారని ఎంపీ రఘురామిరెడ్డి గతంలో రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. సిసి రోడ్డు నిర్మించాల్సిందిగా సూచించారు. దీంతో స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ రైల్వే శాఖ నిధులతో మూసేసిన రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్ఎస్పి మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయించారు. ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి.. రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడపా వెంకట రామ



నరసయ్య , టీడీపీ నాయకులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, రైతులు, స్థానికులు నెల్లూరి రమేష్, అమరబోయిన బసవయ్య, కొల్లా సైదులు, తోట వెంకటరావు, మోరంపూడి బాబు, వేటుకూరి నాగేశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ..ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# చేగుంట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన,డి ఎస్ పి నరేందర్ గౌడ్,



**నవంబర్ 21 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట పోలీస్ స్టేషన్, వార్షిక తనిఖీల్లో భాగంగా తూప్రాన్ డిఎస్పీ నరేందర్ గౌడ్ శుక్రవారం నాడు, చేగుంట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా స్టేషన్ కి వచ్చిన
డీఎస్పి ని రామయంపేట్ సిఐ, వెంకట్ రాజా గౌడ్, చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, పూల మొక్కలతో స్వాగతం తెలిపారు, అనంతరం ఎస్సై ఆధ్వర్యంలో పరేడ్ ను స్వీకరించారు.
అనంతరం స్టేషన్లో ఉన్న పలు రికార్డులు, ఆయుధ సంపత్తిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.
అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ స్టేషన్లో నమోదైన కేసులు త్వరగా పరిష్కరించాలని ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ఆదేశించారు, ప్రతి ఒక్కరూ ఫ్రెండ్లీ పోలీసు విధానం కలిగి ఉండాలని, విధినిర్వహణలో,అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు,. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ స్టేషన్ రికార్డులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో రామాయంపేట సిఐ వెంకట్ రాజా గౌడ్, ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి, ఎస్ ఐ 2,బిక్య నాయక్,ఏ ఎస్ ఐ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోట మైసమ్మ దేవాలయం ఉండి లెక్కింపు



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్తు హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామం నందు గల శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయం నందు ఈరోజు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ మరియు ఆలయ ఈవో నల్లమోతు శేషయ్య ఆధ్వర్యంలో హుండి లెక్కింపు నిర్వహించడం జరిగింది. ఆదాయం 26,609/-రూపాయలు అలాగే అమ్మవారికి వచ్చినటువంటి చీరలు మొత్తం103, వాటి వేలం పాట వాయిదా వేయడం జరిగింది.
ఓం శ్రీమాత్రే నమః

# నేడు జాబ్ మేళా నిర్వహణ ....

- జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్
- మారుతి ఆగ్రోటెక్ అండ్ ఫర్టిలైజర్స్ హైదరాబాద్ కంపెనీలో 100 ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహణ

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం మారుతి ఆగ్రోటెక్ అండ్ ఫర్టిలైజర్స్ హైదరాబాద్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (నవంబర్, 22న) శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా మార్కెటింగ్ సేల్స్ అండ్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టుకు ఎస్సెసి, ఏదైనా డిగ్రీ అర్హత గల 20 నుండి 40 వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని అన్నారు.
మొత్తం 100 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 9666710273 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో విజేతలు వీరే

**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లో ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించడం జరిగినది దీనిలో ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ కాకర్ల పాఠశాల ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ పాప కొల్లు పాఠశాల. తెలుగు మీడియంలో ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ జూలూరుపాడు ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ పడమటి నర్సాపురం ప్రైవేట్ స్కూల్లో విభాగంలో శ్రీ వశిష్ట విద్యాలయం వారు విద్యార్థులు ప్రథమ స్థానం సాధించడం జరిగినది. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం మరియు ప్రైవేట్ స్కూల్ నుండి ప్రథమ స్థానం సాధించిన వాళ్లు మాత్రమే జిల్లా స్థాయికి ఎంపిక కాబడతారు ఈ కార్యక్రమంలో పాపకొల్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్ కే మీరా సాహెబ్ గారు మరియు కాకర్ల పాఠశాల




ప్రధానోపాధ్యాయులు పి సంజీవరావు గారు జూలూరుపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య, ఈ మండల స్థాయి పోటీలు నిర్వహించుటకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీమతి సురపనేని శాంతకుమారి మరియు బోడ కృష్ణ గారు వ్యవహరించారు, నిమ్మగడ్డ ఉమా గారు నండ్రుగురు మూర్తి గారు పి రామనాథం రామిశెట్టి శ్రీనివాసరావు గారు సర్దార్ పటేల్ అరుణకుమారి ఉమామహేశ్వరి శకుంతల బి సునీత గుండా నాగ రమేష్ ప్రతాపరెడ్డి సిహెచ్ యుగంధర్ పాల్గొన్నారు

# విద్యుత్ సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి : షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరులో గత పది సంవత్సరాలుగా విద్యుత్ సమస్యతో ఎస్సీ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వీరి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టింది.
భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి 64000 రూపాయలతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ విద్యుత్తు లైను కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ సీనియర్ నాయకులు, దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం పనిచేస్తుందని గత ప్రభుత్వంలో తీవ్ర



ఇబ్బందులు పడ్డారని ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్కే ఖాజావలి,కాకర్లపూడి కళ్యాణ్, నల్లగాస్ రమేష్ యాదవ్,గుడ్డే సాయిబాబు,, కురుసం కృష్ణమూర్తి,బొల్లె వెంకన్న, ఆత్మకూరి ప్రవీణ్,అరికెళ్ల రఘుపతి,అరకిల మల్లయ్య, కలుగూరి ఎర్రం బాబు, తిప్పనపల్లి చంద్రశేఖర్

# చింతకాని మండలలో 15 గ్రామాలకు పంచాయతీరాజ్ శాఖ క్రింద 6 కోట్ల 35 లక్షలు నిధులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిపార్సు మేరకు చింతకాని మండలంలోని 15 గ్రామాలకు పంచాయతీరాజ్ శాఖ %జ== ాజూ% గ్రాంట్ క్రింద 6 కొట్ల 35 లక్షల రూపాయల %ాజ ాబఎజూశ్రీఖఅ% నిధులను మంజురు చెయడం జరిగింది అని చింతకాని మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షులు %డ% మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు

ప్రతి పల్లె లోని %ంఎ% కాలనీలు అభివృద్ధి చెందలి ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు చెయాలి అన్న దృఢమైన సంకల్పంతో మధిర నియోజకవర్గని అభివృధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్న శ్రీ మల్లు భట్టి విక్రమార్క కిఆయా గ్రామ శాఖ అద్యక్షులు ,గ్రామ ప్రజలు హృదయపూర్వక కృత్ణతలు తెలియజేశారు
చింతకాని మండలంలోని 15 గ్రామాలకు మంజూరయిన నిధుల వివరాలు
ప్రొద్దుటూరు -75.00
నాగిలిగుండ -25.00
పాతర్లపాడు -45.00
కోమట్లగూడెం -12.00
బొప్పారం -10.00
చిన్నమండవ - 15.00
కొడుమూరు - 66.00
గాంధీనగర్ కాలనీ - 46.00
సీతంపేట -9.00
వందనం -185.00
నేరడ -62.00 అనంతసాగర్ -16.50
రైల్వేకాలనీ(నాగులవంచ)- ?10.50
నాగులవంచ -35.00
రాఘవపురం -23.00

# ఉత్సాహభరితంగా కొనసాగిన తెలంగాణ - నార్త్ ఈస్ట్ స్పోర్ట్స్ ఫెస్టివల్

**సికే న్యూస్ ప్రతినిధి**
తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ కార్యక్రమాల భాగంగా నిర్వహించిన స్పోర్ట్స్ ఫెస్టివల్ తెలంగాణలో ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది.
గోపీచంద్ అకాడమీలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలకు గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ప్రారంభ గౌరవం వహించారు. తెలంగాణ వర్సెస్ నార్త్ ఈస్ట్ జట్ల మధ్య బాయ్స్, గర్ల్స్ విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాలు మరియు తెలంగాణకు గ్రామీణ క్రీడలకు ఉన్న బలమైన నేపథ్యం, రెండు ప్రాంతాల క్రీడా సంస్కృతికి సామీప్యతను సూచిస్తున్నదని అన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, గోపీచంద్ అకాడమీ సిబ్బంది, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.
తదనంతరం గచ్చిబౌలి స్టేడియంలో నార్త్ ఈస్ట్%-%తెలంగాణ స్పోర్ట్స్ ఎంటర్ ప్రెన్యూర్స్, క్రీడా జర్నలిస్టుల సమావేశం నిర్వహించబడింది. అదేవిధంగా ఈశాన్య రాష్ట్రాల అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీతల ఆధ్వర్యంలో ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, సెపక్ తక్రా, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడా విభాగాల్లో స్పెషల్ కోచింగ్ క్లినిక్స్ నిర్వహించారు.
గచ్చిబౌలి మెయిన్ స్టేడియంలో జరిగిన ఫుట్‌బాల్ పోటీలలో, మహిళల విభాగంలో తెలంగాణ జట్టు 2%-%0 గోల్స్‌తో ఈశాన్య రాష్ట్రాల జట్టుపై విజయం సాధించింది. పురుషుల విభాగంలో ఈశాన్య రాష్ట్రాల జట్టు 2%-%0 తో తెలంగాణపై విజయం నమోదుచేసింది. ఈ పోటీలను ఇండియన్ ఫుట్‌బాల్ లెజెండ్ బూటియా, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ప్రారంభించారు.
విజేతలకు మిజోరం క్రీడా శాఖ మంత్రి లౌలింగ్ లోవా హమారా, క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి, ఈశాన్య రాష్ట్రాల అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు బహుమతులు అందజేశారు.



# సీనియర్ న్యాయవాది, భారత బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు స్వామి రమేష్ కుమార్ ని సత్కరించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్



**సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** మన సీనియర్ న్యాయవాది, ఇండియన్ ఐబీబీఎఫ్ ప్రెసిడెంట్ శ్రీ స్వామి రమేష్ కుమార్ పర్యవేక్షణలో నవంబర్ 11-17, 2025లో ఇండోనేషియా బదాంలో జరిగిన ప్రపంచ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్‌లో భారతదేశం అద్భుత విజయాన్ని సాధించింది.
దేశం మొత్తం 11 స్వర్ణ, 9 రజత, 5 కాంస్య పతకాలు గెలుచుకుంది. పురుషుల ఓవరాల్‌లో 715 పాయింట్లతో స్వర్ణం, మహిళల ఓవరాల్‌లో 245 పాయింట్లతో కాంస్యం సాధించారు.
%వీతీ. ఖఅఅజవతీంవ% 2025 టైటిల్ ను మన భారత క్రీడాకారుడు సర్వనామణి సాధించారు. ఇది . ఇది మనకు, మన దేశానికి ఎంతో గర్వకారణం.ఈ విజయాలకు శ్రీ స్వామి రమేష్ కుమార్ నాయకత్వం ఎంతో కీలకం.
ఖమ్మానికి విచ్చేసిన సందర్భంగా సత్కారం.. ఖమ్మంలో స్వామి రమేష్ కుమార్ ని కలిసి.. మనసారా శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించడం జరిగింది. వారి పర్యవేక్షణలో.. భారత బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ మరిన్ని అద్భుత విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ.. శుభాకాంక్షలు, అభినందనలు.

# గన్నవరం నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందే యార్లగడ్డ

**గన్నవరం, సికే న్యూస్ ప్రతినిధి,:** గన్నవరం నియోజకవర్గం లోని మూడు మండలాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సిందేనని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల పునర్విభజన పై కసరత్తు చేస్తున్న మంత్రుల కమిటీ శుక్రవారం ఎమ్మెల్యే వెంకట్రావును తుది నిర్ణయం చెప్పాలని కోరారు. గన్నవరం నియోజకవర్గం లోని విజయవాడ రూరల్ మండలం ఎన్టీఆర్ జిల్లాలోనే ఉందని మిగిలిన మూడు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని తాను ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు కమిటీకి తెలిపారు. గన్నవరం నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయని, అదే విధంగా భౌగోళికంగా చూస్తే గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు ఈ మూడు మండలాలు జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కు దూరంగా ఉండటంతో పాటు విజయవాడకు దగ్గరగా ఉన్నాయని, రాకపోకలకు సాగించేందుకు ఈ మూడు మండలాల ప్రజలకు విజయవాడ అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం గన్నవరంలో ఉండటంతో గన్నవరం మండలాన్ని తప్పనిసరిగా ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాల్సి ఉంటుందని, మిగిలిన రెండు మండలాలను కూడా ఎన్టీఆర్ జిల్లాలో కలిపితే అన్ని రకాలుగా ప్రజలకు, అధికారులకు ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు. ఇదే అంశం పై తాను గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో ప్రత్యేక బృందంతో సర్వే చేయించి ప్రజల అభిప్రాయాలను సేకరించగా మెజార్టీ ప్రజలు ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని కోరడంతో ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు యార్లగడ్డ కమిటీకి స్పష్టం చేసారు. ఈ అంశం పై పునరాలోచనకు తావు లేదని నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందేనని మంత్రుల కమిటీ ని యార్లగడ్డ డిమాండ్ చేసారు. ఇది ఇలా ఉండగా ఎన్టీఆర్ పుట్టిన నిమ్మకూరు కృష్ణా జిల్లాలో ఉన్నందున కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరును, ప్రకాశం బ్యారేజీ( కృష్ణా బ్యారేజి ) ఉన్నందున ఎన్టీఆర్ జిల్లాను కృష్ణా జిల్లాగా పేర్లను మార్పు చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ శాసనసభ కమిటీకి సూచించారు.

# ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఫుట్ పాత్ పై ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్ ట్రాక్ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందించాలి
- రాంగ్ రూట్ డ్రైవింగ్ అరికట్టేందుకు పటిష్ట చర్యలు
- నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యలపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లోని, తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వైరా రోడ్డు, బైపాస్, ఇల్లందు రోడ్డు వంటి 8 ప్రధాన రోడ్లకు సంబంధించి ఫుట్ పాత్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫుట్ పాత్ పై ఏర్పాటు చేయాల్సిన ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. నగరంలో అవసరమైన చోట ఫుట్ పాత్ వద్ద బస్ బే సైతం ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. దేశంలోని ఇతర నగరాలలో ఉన్న డిజైన్లను పరిశీలించి, ఖమ్మం నగర అవసరాలను దృష్టిలో పెట్టుకుని మంచి డిజైన్ తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ డివైడర్ తో పాటు ఫుట్ పాత్ వే అధికంగా ఉండేలా చూడాలని అన్నారు. దాంతో పాటు పోల్స్, లైటింగ్ ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అరికట్టడానికి ఏఐ సాంకేతికత సహాయంతో దీనిని గుర్తించేలా ఏర్పాట్లు చేసి, రోడ్ల ప్రమాదాల నియంత్రణకు నగరంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం నగరంలో పలు చోట్ల గుంతలను పూడ్చి రోడ్లను మరమ్మత్తు చేశామని, ప్రస్తుతం లేన్ మార్కింగ్ పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ డిఇ ధరణి కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం!



- వాడబలిజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం.
- మత్స్యకార సొసైటీ పథకాలు వాడబలిజలకు అందేలా కృషి చేస్తాం.
- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 21,**ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో వాడబలిజ సేవ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. భద్రాచలం పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని వాడబలిజ జెండాను ఆవిష్కరించారు.

**వాడబలిజల సమస్యలు పరిష్కరించటం తో పాటు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం ః ఎమ్మెల్యే తెల్లం హామీ...**

అనంతరం జరిగిన వాడబలిజ మత్స్యకారుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రసంగిస్తూ, భద్రాచలం నియోజకవర్గంలో వాడబలిజ మత్స్యకారులకు, యువకులకు, విద్యార్థులకు, మహిళలకు మత్స్యకార సొసైటీ నుండి వచ్చే సంక్షేమ పథకాలతో పాటు, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాడబలిజ కులస్థులకు చేప పిల్లల పెంపకం కోసం చెరువుల నిర్వహణకు ఏజెన్సీలో అనుమతి ఇవ్వాలని కోరగా, దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు.

నియోజకవర్గ ఎమ్మెల్యేగా వాడబలిజల సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధి కోసం తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, ఎల్లప్పుడూ వాడబలిజ కులస్తులకు అండగా ఉంటామని డాక్టర్ తెల్లం వెంకట్రావు స్పష్టం చేశారు.

**సంఘం బలోపేతంపై నాయకుల పిలుపు...**

ఈ సందర్భంగా వాడబలిజ ఉద్యోగులు డెక్క నరసింహారావు మాట్లాడుతూ, కులస్థులందరూ ఐకమత్యంతో ఉండాలని, సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పుల మురళి మాట్లాడుతూ, రాష్ట్రంలో వాడబలిజ కులస్థులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఉద్యోగ ఉపాధి రంగాలలో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏజెన్సీలో వాడబలిజలు పోటీ చేసి సత్తా చాటాలని కోరారు. తమ హక్కుల కోసం నిరంతరం పోరాడాలని, తమ ఐక్యమత్యమే సంఘానికి బలం అని ఆయన ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో వాడబలిజ సంఘం నాయకులు బి.రాంబాబు, అర్జున్, లక్ష్మీనారాయణ, శ్రీను, రాకేష్, రాము , నాగేంద్ర, సుందర్, శ్యామ్, ఆర్.వి రమణ, భాస్కర్, సాంబ, ఈశ్వర్, సందీప్, ప్రతాప్ , సమ్మయ్య , సాయి, నాగేశ్వరరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విరుద్ధ చర్యల పై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలి ప్రత్తిపాటి

- న్యాయస్థానాల ఎదుట నేరస్తుల బలప్రదర్శనలతో న్యాయవ్యవస్థ పై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు
- పసుమర్రులో 11.20 ఎకరాల చెరువు ఆక్రమణ..
- మున్సిపల్ అధికారులు కృష్ణారెడ్డి డొంక లోని ఆక్రమణలు వెంటనే తొలగించాలి.
- సీసీఐ అధికారులు నిబంధనలు సడలిం చైనా పత్తి రైతుల్ని ఆదుకోవాలి.

**చిలకలూరిపేట, సికె న్యూస్ ప్రతినిధి** గత పాలకుల భూ దోపిడీ, ప్రభుత్వ స్థలాలు, ప్రజల భూముల అన్యాక్రాంతం ఇప్పట్లో కొలిక్కి వచ్చేట్టు కనిపించడం లేదని, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే భూ ఆక్రమణల సమస్యల్ని ప్రభుత్వం, అధికార యంత్రాంగం పరిష్కరిస్తున్నా, మరలా రోజు రోజుకీ కొత్తవి పుట్టుకొస్తున్నాయని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి ప్రజల నుంచి సమస్యల తాలూకా అర్జీలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. జగన్ నియంత్రత్వ పోకడలతో రాజ్యాంగ విరుద్ధ చర్యల పై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలన్నారు. అడ్డగోలుగా ఆర్థిక నేరాలకు పాల్పడి, ఇప్పటికే 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్, తాజాగా సీబీఐ కోర్టుకు హాజరయ్యే క్రమంలో హంగామా సృష్టించడం ప్రజాస్వామ్య నిబంధనలకు పూర్తి విరుద్ధమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గౌరవించాల్సిన న్యాయ స్థానాలు, న్యాయమూర్తుల ఎదుట బలప్రదర్శనలు చేయడం కోర్టు కు గైర్హాజరు అవ్వాలన్న జగన్ ముందస్తు ప్రణాళికలో భాగమేనన్నారు. న్యాయ స్థానాలు అందరి విషయంలో ఒకే విధంగా ఉంటాయనే భావనను ప్రజలకు కలిగించడంలో న్యాయవ్యవస్థ పక్షపాతంగా వ్యవహరించాలని, జగన్ నియంత్రత్వ పోకడలు, రాజ్యాంగ విరుద్ధ చర్యల పై న్యాయ స్థానాలు ప్రత్యేక దృష్టి సారించి, భవిష్యత్ లో నిన్నటి తరహా ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. న్యాయ స్థానాల ఎదుట నేరస్తుల బలప్రదర్శనలు, ఇతర చర్యలతో న్యాయవ్యవస్థ పై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయన్నారు.

చెరువు అన్యాక్రాంతం వ్యవహారం నిగ్గుతేల్చండి. పసుమర్రు గ్రామం లోని 11.20 ఎకరాల చెరువును పట్టా భూమిగా మార్చి అక్రమ రిజిస్ట్రేషన్ చేసి, అన్యాక్రాంతం చేసినట్టు, స్థానికంగా ఉన్న కృష్ణారెడ్డి డొంకలో ఆక్రమణలు పెరిగిపోయినట్టు నేడు ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినట్టు ప్రత్తిపాటి తెలిపారు. సర్వే నంబర్లు జాగ్రత్తగా పరిశీలించి, రీసర్వే చేసి చెరువు అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం నిగ్గుతేల్చి, బాధ్యుల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారుల్ని ఆదేశించామని, పట్టణ వ్యాప్తంగా ఉన్న కాలువలు, రోడ్ల పై ఉన్న ఆక్రమణల్లో చాలావరకు తొలగించామని, మిగిలిన వాటి పై కూడా దృష్టి పెడతామని ప్రత్తిపాటి చెప్పారు. ఆక్రమణల వల్ల ప్రజలతో పాటు ఆక్రమణ దారులకు, భవన యజమానులకూ నష్టమే. కాలువలు, రోడ్లు ఆక్రమించడం, నిర్మాణాలు చేపట్టడం గత ప్రభుత్వ హయాంలో చాలామందికి పరిపాటిగా మారిందని, ఈ ప్రభుత్వం ఆక్రమణల్ని ఉపేక్షించబోదని ఆయన స్పష్టంచేశారు. వాహనాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్లు, డ్రైన్లు ఆక్రమిస్తే అది ఎప్పటికైనా సమస్యగానే మారుతుందని, ఆక్రమణల వల్ల తమ స్థలాలు, భవనాల విలువ కూడా తగ్గిపోతుందనే నిజాన్ని ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. నివాసాలు లేని పేదలకు టిడ్కో గృహాలు నిర్మించామని, వాటిని సద్వినియోగం చేసుకోకుండా కాలువల పై నిర్మాణాలు చేపట్టడం ఎంతమాత్రం సరైన పద్ధతి కాదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. నిబంధనలు సడలిం చైనా పత్తి రైతులకు న్యాయం చేయాలని అధికారుల్ని కోరాం..సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లలో వేగం పెంచాలని, తేమ నిబంధనలు సడలిం చైనా రైతులకు న్యాయం చేయాలని సీసీఐ అధికారుల్ని కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నందున, ముఖ్యమంత్రి కూడా దృష్టి పెట్టారన్నారు. పత్తి రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయి, చెప్పలేని బాధలో ఉన్నారనే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్టు మాజీమంత్రి తెలిపారు. రైతుల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి తప్పకుండా న్యాయం చేస్తారనే నమ్మకం రైతాంగంలో ఉందన్నారు. కార్డుదారులకు రేషన్ అందకపోతే వెంటనే ఫిర్యాదు చేయండి. రేషన్ పంపిణీలో జరిగే అవకతవకలు, కార్డుదారులకు సకాలంలో సరుకులు ఇవ్వకపోయినా వెంటనే అధికారులకు తెలియచేయాలని ప్రత్తిపాటి ప్రజలకు సూచించారు. రేషన్ సరకుల పంపిణీ పేదల్ని దృష్టిలో పెట్టుకొని చేపట్టడం జరిగిందని, కార్డుదారులకు నిర్ణీత వేళల్లో డీలర్లు విధిగా రేషన్ ను అందించాలని ప్రత్తిపాటి సూచించారు. అర్జీల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం, టీడీపీ కేంద్ర కార్యాలయం ప్రత్యేక శ్రద్ధ పెట్టాయి. ప్రజలందించే అర్జీల పరిష్కారం పై అధికారుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నామన్న ప్రత్తిపాటి. ముఖ్యమంత్రి కార్యాలయంతో పాటు, టీడీపీ కేంద్ర కార్యాలయం ప్రజాసమస్యల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. తమ దృష్టికి వచ్చే సమస్యల్లో ఎన్ని పరిష్కరించాము, ఎన్ని అపరిష్కృతంగా ఉన్నాయి, ఎందుకు పరిస్కారం కాలేదనే వివరాల్ని కూడా కేంద్ర కార్యాలయం లోని గ్రీవెన్స్ విభాగానికి తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






# సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి
- రఘునాధపాలెం మండలం వివి పాలెం లో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి రఘునాథపాలెం, నవంబర్ -22** :సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి, శుక్రవారం రఘునాధపాలెం మండల వి. వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం కు అనుసంధానంగా చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తి పోతల పథకంలో ఉన్న పెద్ద మోటర్లకు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా 33/11 కేవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎండాకాలం వచ్చేలోపు చెరువులో నీళ్ళు ఉండేలా చూడాలని, సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. పైపులైన్ ద్వారా బుగ్గ వాగు నుంచి కామేపల్లి, రఘునాథ పాలెం మండలంలోని కొన్ని చెరువులకు నీరు నింపేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటల వల్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. 3 సంవత్సరాల సమయంలో పంట చేతికి వస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ వారి పామాయిల్ ఫ్యాక్టరీ సైతం సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ చీరలను గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి, ఇందిరమ్మ చీర అందించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ లోపు చీరల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని, పనులు నాణ్యతతో జరగాలని అన్నారు. మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా రోడ్ల విస్తరణ చేయాలని అన్నారు. ప్రజలందరూ చర్చించుకుని ఏకగ్రీవంగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లను ఎన్నుకుంటే పది లక్షల రూపాయల గ్రాంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం ప్రజల ఆశను నెరవేరుస్తూ 24 చెరువులు నింపడం ద్వారా 2200 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకంకు అనుసంధానంగా చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. వివి పాలెం గ్రామంలో ప్రజలకు రావాల్సిన ఇండ్ల పట్టాలపై తహసిల్దార్ ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ట్రాన్స్కో ఎస్ఇ మహేందర్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటచేలకు వెళ్లే దారి కష్టాన్ని తీర్చిన ఎంపీ రఘురాం రెడ్డి

- ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి
- రైల్వే జీఎంకు ఎంపీ చేసిన విజ్ఞప్తితో నిర్మించిన రైల్వే శాఖ
- పంటచేలకు వెళ్లే దారి కష్టాన్ని తీర్చారంటూ.. పార్లమెంట్ సభ్యులు రామసహాయంకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక రైతులు



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ ( ఎల్ సీ నంబర్ 112) నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు.. 900 మీటర్ల మేరకు సీసీ రోడ్డును రైల్వే శాఖ పూర్తి చేసింది. నాగులవంచ, పాతర్లపాడు గ్రామాల రైతులు కాజీపేట– విజయవాడ మూడో రైల్వే లైన్ కోసం తమ వ్యవసాయ భూములు ఇచ్చారని, ఈ లైన్ తర్వాత వారి పంట పొలాలకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నారని ఎంపీ గతంలో రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. సిసి రోడ్డు నిర్మించాల్సిందిగా సూచించారు. దీంతో స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ రైల్వే శాఖ నిధులతో మూసేసిన రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్ఎస్పి మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి చేయించారు. ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి.. రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడపా వెంకట రామ నరసయ్య, రైతులు, స్థానికులు నెల్లూరి రమేష్, వంకాయలపాటి వెంకటరమణ, ఎల్లంపల్లి నాగేశ్వరరావు, అమరబోయిన బసవయ్య, కొల్లా సైదులు, తోట వెంకటరావు, మోరంపూడి బాబు, వేటుకూరి నాగేశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

**సాంకేతిక నైపుణ్యాలు, విద్యార్హతలు కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం పొందేందుకు అవసరమైన కీలకమైన నైపుణ్యాలు. అయితే కొలువులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు.. వృత్తి నైతికత, నిబద్ధత, నమ్మకం, పారదర్శకత ఎంతో ముఖ్యం. కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగం ఆశించే యువ ఉద్యోగార్థులకు వీటిపై స్పష్టమైన అవగాహన అవసరం. వీటి గురించి కళాశాలల్లో చెప్పరు. ఇవి ప్రతి ఉద్యోగార్థి తప్పక తెలుసుకోవాల్సిన జీవన సూత్రాలు.**



# ఎదగాలంటే.. ఎక్కాలి ఈ మెట్లు



కార్పొరేట్ రంగంలో స్థిరమైన, విజయవంతమైన కెరియర్ కోసం యువత ఈ విలువలను జీవన విధానంగా స్వీకరించాలి. ఉద్యోగానికే కాకుండా.. వ్యక్తిగత నైతికతకూ ప్రాధాన్యమిచ్చే ఉద్యోగులను సంస్థలు ఎప్పుడూ కాపాడుకుంటాయి.

ఇండక్షన్‌లో భాగంగా వ్యాపార వ్యవహారాలకు సంబంధించిన మేరకు కార్పొరేట్ సంస్థలు ఉద్యోగులకు శిక్షణ ఇస్తుంటాయి. కెరియర్‌ను మలుపు తిప్పగల బలమైన అంశాల గురించి ఉద్యోగార్థులు, ఉద్యోగులు స్పష్టంగా తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. ఈ అంశాలను అర్థం చేసుకుంటే కార్పొరేట్ సంస్థల్లో అత్యున్నత విజయాలను అందుకోవచ్చు.

**వృత్తి నైతికత**

ఉద్యోగులు సంస్థలో చేరాక, లక్ష్య సాధనపై ఎక్కువగా దృష్టి సారిస్తుంటారు. ఈ క్రమంలో ఎవరూ తనను గమనించడం లేదని, విలువలు త్యజించి పని చేయడం ప్రమాదకరం.

ఒక సంస్థలో సేల్స్ ట్రెయినీగా చేరిన రాహుల్ నెల వారీ లక్ష్యాలు సాధించే క్రమంలో తన ప్రొడక్ట్‌కు సంబంధించిన కొంత సమాచారం దాచి కస్టమర్ల నుంచి ఆర్డర్లు పొందాడు. అతడు తీసుకువచ్చిన ఆర్డర్లకు సంస్థ సరఫరా చేసిన ప్రొడక్ట్ మ్యాచ్ కాలేదని, కస్టమర్లను తప్పుదోవ పట్టించి, ఆర్డర్లు పొందాడని, సోషల్ మీడియాలో సంస్థపై నెగటివ్ రివ్యూలు వెల్లువెత్తి సంస్థ ప్రతిష్ఠ (గుడ్ విల్) దెబ్బతింది. రాహుల్‌ను మార్కెటింగ్ హెడ్ సంజాయిషీ కోరగా సంబంధం లేని వివరణ ఇచ్చాడు. అతడిలో వృత్తిపరమైన నైతిక విలువలు లేని కారణంగా ఉద్యోగం నుంచి తొలగించారు.

కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగాలు ఆశించే చాలా మంది.. సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలలో శిక్షణ పొందుతున్నారు. కానీ, సున్నితమైన వృత్తి నైతికత లాంటి అంశాలలో వీరికి తగిన అవగాహన ఉండటం లేదు. ఇది ఎవరూ నేరుగా తెలియజేయనప్పటికీ కెరియర్‌పై ప్రభావం చూపే అంశం.

**నిబద్ధత**

ప్రదీప్ ఒక ఐటీ సంస్థలో జూనియర్ డెవలపర్‌గా చేరాడు. కస్టమర్‌కు డెలివరీ ఇవ్వవలసిన ప్రాజెక్ట్‌లో ఒక క్రిటికల్ సమస్య ఎదురైంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఎవరూ ముందుకు రాకపోయేసరికి ఈ బాధ్యతను అతడికి టీమ్ లీడర్ అప్పగించాడు. ఎలాంటి సందేహం లేకుండా ప్రాజెక్టు తీసుకున్నాడు. 'ఈ ప్రాజెక్టుతో ప్రదీప్ పని ఫినిష్' అన్నారు టీమ్ సభ్యులు. అతడు నిబద్ధతతో పనిచేసి, ప్రాజెక్టును పూర్తి డాక్యుమెంటేషన్‌తో సమయానికి కస్టమర్‌కు అందించాడు. ఫలితంగా ప్రాజెక్ట్ విజయం సాధించి సంస్థ ప్రతిష్ఠ పెరిగింది. మేనేజ్‌మెంట్ ప్రదీప్‌ను అభినందించి, టీమ్ లీడర్‌గా ప్రమోట్ చేసింది. నిజాయతీ, నిబద్ధత, బాధ్యతాయుతమైన ప్రవర్తనతో పాటూ నమ్మకాన్ని నిలబెట్ట గల లక్షణం ఉన్నవారు ఉద్యోగంలో విజయం సాధించి, ఉన్నత స్థాయికి చేరుకోగలరు.

**బాధ్యత**

కార్పొరేట్ ఉద్యోగాలలో ఉద్యోగి తన బాధ్యతాయుత ప్రవర్తనతో మేనేజ్‌మెంట్ విశ్వాసం పొందగలిగితే ఉద్యోగంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు వీలవుతుంది.

వికాస్ ఒక తయారీరంగ సంస్థ ఐటీ శాఖలో ట్రెయినీగా చేరాడు. ఒక రాత్రి సమయంలో 'సర్వర్ డౌన్' అయింది. షిఫ్ట్‌లో పనిచేసే ఉద్యోగుల పనికి అంతరాయం కలుగుతుందని అర్థం చేసుకుని.. వెంటనే సమస్యను పరిష్కరించాడు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకూ తెలియజేశాడు. వికాస్ స్వచ్ఛందంగా, సమయానుకూలంగా, బాధ్యతతో స్పందించడం వల్ల సంస్థకు భారీ నష్టం తప్పింది. అతడిని యాజమాన్యం గుర్తించి, ప్రశంసించింది.

యువ ఉద్యోగార్థులు బాధ్యతగా వ్యవహరిస్తే నమ్మకమైన, స్థిరమైన, విజయవంతమైన వృత్తి జీవితాన్ని గడపగలుగుతారు. వ్యక్తిగత నైతికతను జీవన విధానంగా భావించే వారిని తమ సంస్థలో ఉన్నతస్థాయి ఉద్యోగులుగా కార్పొరేట్ యాజమాన్యాలు కోరుకుంటాయి.

**నమ్మకం**

అరుణ్ ఒక సంస్థలో అనలిస్ట్‌గా చేరాడు. క్లయింట్‌కు నిర్దిష్ట సమయానికి పంపాల్సిన రిపోర్టు తయారు చేయలేకపోయాడు. ఈ విషయాన్ని దాచి పెట్టి, తప్పుడు సమాచారంతో రిపోర్ట్ తయారు చేశాడు. కమిట్ అయిన సమయానికే నివేదిక పంపేశానని టీమ్ లీడర్‌కు సమాచారం ఇచ్చాడు. అయితే రిసీవ్ చేసుకున్న నివేదిక సరైంది కాదని తమ టెక్నికల్ మీటింగ్‌లో కస్టమర్ గుర్తించి, మేనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేశాడు. విచారణలో తన తప్పును దాచిపెట్టేందుకు అరుణ్ ప్రయత్నించాడు. అతడు ఉద్దేశపూర్వకంగానే పొరబాటు చేసినట్లు దర్యాప్తులో తేలడంతో, క్రమశిక్షణ చర్య తీసుకున్నారు.

# తల భాగం నీటిలో..తోక నూనెలో కరుగుతాయి

**కొవ్వు ఆమ్లాలు**

***కొవ్వు ఆమ్లాలు పొడవైన కార్బన్ శృంఖలాలను కలిగిన కార్బాక్సిలిక్ ఆమ్లాలు. అంటే ఇవి దివీవీబీ ప్రమేయ సమూహం ఉన్న సమ్మేళనాలు. ఇవి జీవకణాల్లోని లిపిడ్లకు ప్రాథమిక ఘటకాలు. జీవకణాల్లో శక్తి నిల్వ, కణ కవచ నిర్మాణం, జీవక్రియల్లో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. ఈ ఆమ్లాలు హార్మోన్ల సంశ్లేషణలో, కొవ్వు నిల్వల రూపంలో అవయవాల చుట్టూ రక్షణ పొరగా, శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. ఒమేగా-3, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి, నాడీ సంకేత ప్రసారంలో ప్రముఖపాత్ర వహిస్తాయి.***

**కొవ్వు ఆమ్లాల సాధారణ ఫార్ములా:** R-COOH

ఇక్కడ కార్బన్ అణువుల శృంఖలాన్ని సూచిస్తుంది. ఇది సాధారణంగా 4 - 24 వరకు కార్బన్ అణువులను కలిగి ఉంటుంది.

ఉదా: బ్యూటిరిక్ ఆమ్లం, పామిటిక్ ఆమ్లం, స్టియరిక్ ఆమ్లం, లినోలిక్ ఆమ్లం మొదలైనవి

కొవ్వు ఆమ్లాలు జలవిరోధి అంత్యాలు/తోకలు, జలసఖ్యత తలను కలిగి ఉంటాయి.

కొవ్వు ఆమ్లాల తోకలు నీటిలో కరగవు, నూనెల్లో కరుగుతాయి. వీటి తల భాగాలు నీటిలో కరుగుతాయి.

**కొవ్వు ఆమ్లాల వర్గీకరణ**

**1. సంతృప్తత ఆధారంగా**

కొవ్వు ఆమ్లాలను హైడ్రోకార్బన్ తోకలోని కార్బన్ పరమాణువుల మధ్య సంతృప్తత ఆధారంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:

సంతృప్త కొవ్వు ఆమ్లాలు: సంతృప్త కొవ్వు ఆమ్లాల శృంఖలాల్లో కార్బన్ పరమాణువుల మధ్య ఏక బంధాలు(%జ-జ%) మాత్రమే ఉంటాయి. కార్బన్-కార్బన్ ద్విబంధాలను కలిగి ఉండవు.

ఇవి సాధారణంగా గది ఉష్ణోగ్రత వద్ద ఘనరూపంలో ఉంటాయి. వీటిలో కార్బన్ సరళ శృంఖలాలు ఒకదానికి మరొకటి దగ్గరగా అమరి ఉండటమే కారణం.

ఇవి అధిక ద్రవీభవన స్థానాన్ని కలిగి ఉంటాయి.

సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా జంతువుల కొవ్వుల్లో లభిస్తాయి.

శరీరంలో చెడు కొలెస్ట్రాల్ (LDL:Low Density) పెరగడానికి సంతృప్త కొవ్వు ఆమ్లాలు కారణం అవుతాయి.

అసంతృప్త కొవ్వు ఆమ్లాలు: అసంతృప్త కొవ్వు ఆమ్లాల శృంఖలాల్లో కార్బన్ పరమాణువుల మధ్య ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ద్విబంధాలు Ò~R~ు ఉంటాయి.

సాధారణంగా ఇవి గది ఉష్ణోగ్రత వద్ద ద్రవస్థితిలో ఉంటాయి. దీనికి కారణం వీటిలో ద్విబంధాలు కలిగిన కార్బన్ శృంఖలాలు మెలికలు తిరిగి ఒకదానికి మరొకటి దగ్గరగా అమరి ఉండటాన్ని నిరోధిస్తాయి.

ఇవి తక్కువ ద్రవీభవన స్థానాన్ని కలిగి ఉంటాయి.

ఈ కొవ్వు ఆమ్లాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, మంచి కొలెస్ట్రాల్‌ను (HDL: High Density Lipoprotein) పెంచడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో ఉపయోగపడతాయి.

ఇవి గింజలు, అవకాడో, ఆలివ్, పొద్దుతిరుగుడు, సోయాబీన్ నూనెలు లాంటి కూరగాయల/శాకాయుత నూనెల్లో లభిస్తాయి.

**అసంతృప్త కొవ్వు ఆమ్లాలను తిరిగి రెండు రకాలుగా విభజించవచ్చు. అవి:**

ఎ) ఏక అసంతృప్త కొవ్వు ఆమ్లాలు: ఈ రకం కొవ్వు ఆమ్లాల్లో కార్బన్ పరమాణువుల మధ్య ఒక ద్విబంధం ఉంటుంది.

బి) బహు అసంతృప్త కొవ్వు ఆమ్లాలు: ఈ రకం కొవ్వు ఆమ్లాల్లో కార్బన్ పరమాణువుల మధ్య రెండు లేదా అంతకంటే ఎక్కువ ద్విబంధాలు ఉంటాయి.

**2. మూలం ఆధారంగా**

కొవ్వు ఆమ్లాలను వాటి మూలం ఆధారంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:

జంతు ఆధారిత కొవ్వు ఆమ్లాలు: ఇందులో ప్రధానంగా సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. అధిక సంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉండటం వల్ల గది ఉష్ణోగ్రత వద్ద ఘనస్థితిలో ఉంటాయి.




మూలం: వెన్న, చేపల నూనె, మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు, పాల ఉత్పత్తులు

ఉదా: స్టియరిక్ ఆమ్లం, పామిటిక్ ఆమ్లం మొదలైనవి.

మొక్కల ఆధారిత కొవ్వు ఆమ్లాలు: వీటిలో ఏక అసంతృప్త కొవ్వు ఆమ్లాలు, బహు అసంతృప్త కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి.

అధిక అసంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉండటం వల్ల సాధారణంగా గది ఉష్ణోగ్రత వద్ద ద్రవస్థితిలో ఉంటాయి.

మూలం: విత్తనాలు, అవకాడో, ఆలివ్, సోయాబీన్, పొద్దుతిరుగుడు లాంటి నూనెలు

ఉదా: ఓలిక్ ఆమ్లం, లినోలెనిక్ ఆమ్లం మొదలైనవి.

**3. ఆవశ్యకత ఆధారంగా**

కొవ్వు ఆమ్లాల ఆవశ్యకత ఆధారంగా వీటిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:

ఆవశ్యక కొవ్వు ఆమ్లాలు: వీటిని శరీరం స్వయంగా తయారు చేయలేదు. కాబట్టి వీటిని ఆహారం నుంచి తప్పనిసరిగా తీసుకోవాలి.

ఉదా: లినోలిక్ ఆమ్లం, లినోలెనిక్ ఆమ్లం, అరాకిడోనిక్ ఆమ్లం, డోకోసాహెక్సేనోయిక్ ఆమ్లం లాంటి ఒమేగా-3, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు.

అనావశ్యక కొవ్వు ఆమ్లాలు: వీటిని శరీరం స్వయంగా ఇతర పోషక సమ్మేళనాల నుంచి ఉత్పత్తి చేసుకుంటుంది. కాబట్టి ఆహారం ద్వారా వీటిని తీసుకోవాల్సిన అవసరం లేదు.

ఉదా: పామిటిక్ ఆమ్లం, స్టియరిక్ ఆమ్లం మొదలైనవి.



గ్లామరస్ ఈవెంట్‌లో క్రిస్టల్-అలంకరించిన గౌనులో అవ్నీత్ కౌర్ స్టన్స్

# ది రాజా సాబ్: ఓవర్సీస్ లో అసలు రచ్చకు కారణమిదే



ప్రభాస్ అంటేనే భారీ కటౌట్, చేతిలో పెద్ద కత్తి, యుద్ధం.. గత కొన్నేళ్లుగా మనకు ఇవే గుర్తొస్తున్నాయి. 'బాహుబలి' నుంచి మొన్నటి 'కల్కి' వరకు ప్రభాస్ ను ఒక సీరియస్ వారియర్ గానే చూస్తున్నాం. కానీ ఫ్యాన్స్ మనసులో మాత్రం ఎక్కడో ఒక చిన్న వెలితి ఉంది. మా పాత 'డార్లింగ్' ఎప్పుడు వస్తాడు? 'బుజ్జిగాడు' లాంటి ఈజ్, ఆ చిలిపి నవ్వులు మళ్ళీ ఎప్పుడు చూస్తాం? అని వారు ఎదురుచూడని రోజు లేదు. సరిగ్గా ఆ కోరిక తీర్చడానికే 'ది రాజా సాబ్' వస్తున్నాడు.నార్త్ అమెరికాలో ఈ సినిమాపై ఉన్న క్రేజ్ చూసి ట్రేడ్ పండితులు ఆశ్చర్యపోవడానికి ప్రధాన కారణం ఇదే. ఇది వందల కోట్ల విజువల్ ఎఫెక్ట్స్ సినిమానే, యుద్ధం లేదు. కేవలం మారుతి మార్క్ హారర్ కామెడీ. గ్రాఫిక్స్ లోన్ భయపెడుతూ నవ్వించనున్నారు. అయినా సరే, 2026న జనవరి 8 ప్రీమియర్స్ ఉంటే, నెల రోజుల ముందే (డిసెంబర్ 4న) టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేస్తున్నారు.సాధారణంగా రాజమౌళి సినిమాకో, లేదా భారీ యాక్షన్ సినిమాకో ఇలాంటి హడావిడి ఉంటుంది. కానీ ఒక ఫన్ ఎంటర్టైనర్ కి ఈ రేంజ్ రెస్పాన్స్ రావడం ప్రభాస్ స్టార్ డమ్ కి నిదర్శనం.

అసలు విషయం ఏంటంటే.. ప్రభాస్ ని సీరియస్ రోల్స్ లో చూసి చూసి ఆడియన్స్ కి ఒక రకమైన ఫీలింగ్ వచ్చింది. అందుకే ఈసారి ఆయన్ని ఒక ఫన్, ఈజీ గోయింగ్ రోల్ లో చూడాలని డిసైడ్ అయ్యారు.

మారుతికి కామెడీ టైమింగ్, హీరోల బాడీ లాంగ్వేజ్ ని స్టైలిష్ గా చూపించడంలో మంచి పట్టుంది. ఈ కాంబినేషన్ లో 'వింటేజ్ ప్రభాస్' బయటకు వస్తాడనే నమ్మకమే ఇప్పుడు ఓవర్సీస్ లో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యే ఛాన్స్ ఉంది. మరోవైపు సందీప్ రెడ్డి వంగాతో చేయబోయే 'స్పిరిట్' సినిమా పనులు డిసెంబర్ లో మొదలవుతున్నాయి. లుక్ టెస్ట్ కూడా పూర్తయింది. అది ఎలాగూ వయొలెన్స్ తో కూడిన సీరియస్ సినిమా. కాబట్టి ఆ రక్తపాతం చూసేలోపు, ప్రేక్షకులకు కాస్త రిలీఫ్ ఇచ్చేలాగా 'రాజా సాబ్' ఉపయోగపడనుంది. ప్రభాస్ కెరీర్ గ్రాఫ్ లో ఇదొక పర్ఫెక్ట్ బ్యాలెన్సింగ్ స్టెప్.నార్త్ అమెరికాలో మొదలైన ఈ హంగామా చూస్తుంటే, 'రాజా సాబ్' బాక్సాఫీస్ దగ్గర నవ్వుల జాతర చేయడం ఖాయంగా కనిపిస్తోంది. బాహుబలి 2 రికార్డులను (22 మిలియన్ డాలర్లు) టచ్ చేయాలంటే కత్తులే అవసరం లేదు, డార్లింగ్ నవ్వితే చాలు అని ఈ సినిమా నిరూపించేలా ఉంది. చూడాలి మరి ఓపెనింగ్స్ రికార్డులు ఏ రేంజ్ లో ఉంటాయో.



ఐశ్వర్య మీనన్ యొక్క తాజా బ్రౌన్ దుస్తుల ఆన్‌లైన్‌లో హృదయాలను గెలుచుకుంది

# గ్లోబల్ ప్లాన్ లో నాని బిగ్ స్టెప్



'దసరా' సినిమాతో తనలోని మాస్ యాంగిల్ ను పరిచయం చేసిన నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు తన టార్గెట్ ను మరింత పెంచేశాడు. కేవలం పాన్ ఇండియా స్టార్ గా మిగిలిపోకుండా, గ్లోబల్ బాక్సాఫీస్ ను టచ్ చేయాలనే కసి అతనిలో కనిపిస్తోంది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ప్యారడైజ్' సినిమా కోసం నాని వేస్తున్న ప్లాన్స్ చూస్తుంటే, టాలీవుడ్ నుంచి మరో అంతర్జాతీయ స్థాయి సినిమా రాబోతోందనిపిస్తోంది.

ఈ సినిమాను నాని కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఎస్ ఎల్ వి సినిమాస్ అధినేత సుధాకర్ చెరుకూరి ఎక్కడా రాజీ పడకుండా ఖర్చు చేస్తున్నారు. అయితే పెట్టిన బడ్జెట్ వెనక్కి రావాలంటే కేవలం మన మార్కెట్ సరిపోదు. అందుకే సినిమాను ఇంటర్నేషనల్ ఆడియన్స్ కు రీచ్ అయ్యేలా ప్రమోట్ చేయాలని టీమ్ డిసైడ్ అయ్యిందట. కథలో ఉన్న ఎమోషన్, రా యాక్షన్ యూనివర్సల్ గా అందరికీ కనెక్ట్ అవుతుందని నాని బలంగా నమ్ముతున్నారు.దీనికోసం ఒక సరికొత్త ప్రమోషనల్ స్ట్రాటజీని సిద్ధం చేస్తున్నారు. లోకల్ మీడియాకే పరిమితం కాకుండా, ఇంటర్నేషనల్ మీడియాను, పాపులర్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ఆహ్వానించాలనే ఆలోచనలో ఉన్నారు. వారికి స్పెషల్ గా సినిమాలోని కొన్ని హై ఆక్టేన్ సీన్స్, మేకింగ్ వీడియోలు చూపించి, వెస్ట్ లో బజ్ క్రియేట్ చేయాలనేది ప్లాన్.

అంతేకాదు, ఈ సినిమా కోసం ఏకంగా హాలీవుడ్ స్టార్ 'రయాన్ రెనాల్డ్స్' పేరును తెరపైకి తీసుకురావడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. సినిమాను గ్లోబల్ గా ప్రెజెంట్ చేయడానికి లేదా ప్రమోషన్స్ లో భాగం చేయడానికి నాని టీమ్ ఆయన్ను సంప్రదించిందట. ఈ డీల్ ఇంకా ఓకే అవ్వకపోయినా, అసలు నాని టీమ్ ఆలోచనలే హాలీవుడ్ రేంజ్ లో ఉన్నాయని దీన్ని బట్టి అర్థమవుతోంది.

రీసెంట్ గా రిలీజైన 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్' గ్లింప్స్ చూస్తే ఆ క్వాలిటీ ఏంటో అర్థమవుతుంది. అనిరుధ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, శ్రీకాంత్ ఓదెల టేకింగ్ హాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉన్నాయి. కంటెంట్ లో ఆ దమ్ము ఉంది కాబట్టే, నాని ఇంత పెద్ద రిస్క్ చేయడానికి ధైర్యం చేస్తున్నాడు.మొత్తానికి 'ది ప్యారడైజ్' ఇప్పుడు కేవలం ఒక తెలుగు సినిమా కాదు, అదొక గ్లోబల్ ప్రాజెక్ట్. మార్చి 26, 2026న రిలీజ్ కానున్న ఈ సినిమా కోసం చేస్తున్న ఈ ప్రయత్నాలు ఫలిస్తే, నాని రేంజ్ ఊహించని స్థాయికి వెళ్లడం ఖాయం. మరి ఈ 'గ్లోబల్ స్కెచ్' ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.